6-3-1992 శుక్రవారం 12 పేజీలు సంపుటి :63 సంచిక :10 విడిప్రతి : రు. 1.50 లు

Regd. No. H.N.L. 18

జమీన్‌రైతు

కలర్ ఆటో కెరాక్స్
మరియు
లామినేషన్ సౌకర్యం కలదు
శ్రీ రాఘవేంద్ర ఆటో కెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
నెల్లూరు
ఫోన్. 23649

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

ముఖ్యమంత్రి పీఠం పదిలం!

ముఖ్యమంత్రి అధికార పీఠం నుస్థిర పరచుకోవడానికి తిరుపతి ఎఐసిసి సమావేశాలు పివి. ఇచ్చిన వరంలాగా ఉపకరిస్తున్నాయి. జనార్దన రెడ్డికి రాష్ట్రంలో ఇప్పుడు ఎదురే లేదు. పలు కారణాల వల్ల అసమ్మతి కార్యకలాపాలు పూర్తిగా అణగిపోవడంతో ప్రభుత్వంలో తిరుగులేని పట్టు లభించింది. కనుచూపు మేరలో ఎక్కడా అసమ్మతి రేగే సూచనలే లేవు. పిసిసి అధ్యక్షుడి ఎన్నికను విజయవంతంగా నిలిపి వియడం జనార్దన రెడ్డి సత్తాను మరొకసారి విరూపించింది. పరిస్థితి ఇంత స్పష్టంగా వున్నప్పటికీ, ప్రత్యర్థులు మాత్రం ఢిల్లీలో పివి దగ్గర ముఖ్యమంత్రికి పట్టు లేదని ప్రచారం చేస్తున్నారు. వారందరికీ నోళ్ళు మూయించే ప్రయత్నమే, తిరుపతి ప్లీనరీ సమావేశాలు. 23సంవత్సరాల తర్వాత ఈ మహాసభలను జరపడానికి ఆంధ్రప్రదేశ్‌కు అవకాశం లభించింది. జనార్దన రెడ్డి గారు పివికి నచ్చ చెప్పి, సమావేశ స్థలాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకు వచ్చారు. ఈ నిర్ణయంలో కాని, సభల నిర్వహణలో కాని పిసిసి అధ్యక్షుడి ప్రమేయమే లేదు. పెత్తనమంతా ముఖ్యమంత్రిదే!

విదిద్వారా జనార్దనరెడ్డికి, పివి రగ్గరున్న సాన్నిహిత్యం వెల్లడి కావరంతోపాటు, జాతీయ స్థాయి నాయకులతో, ఇతర రాష్ట్రాల కాంగ్రెస్ వారులతో ముఖ్యమంత్రికి సాన్నిహిత సంబంధాలు నెలకొనే అవకాశం

ఎఐసిసి సమావేశాలతో పివికి అత్యంత సాన్నిత్యం

ఏర్పరుతుంది. భవిష్యత్తుపై ఆశ, కోరిక వున్న వారికెవరికైనా ఈ పరిచయాలు ఎంత ఉపకరిస్తాయో చెప్పనవసరం లేదు. మారిన రాజకీయ పరిస్థితులలో, పార్టీల పలుకుబడి వుంటే ప్రతినాయకుడూ ఢిల్లీ అధికార పంపకంలో భాగస్వామ్యం వహించి పిలు పొందుతాడు. ఏకకుటుంబ గుత్తాధిపత్యం అదృశ్యమైన తర్వాత బలవంతుడే రాజా అన్న సామెత ఆచరణలోకి వస్తున్నది. జనార్దన రెడ్డి ఆలోచనలు అంత దూరం వెళ్తాయో లేదో తెలియదు కాని, ఈ సమావేశాలు మాత్రం ఆయనకు అందుకొక అవకాశంగా పనికి వచ్చేది ఖాయం.

రాజ్యసభకు పోటాపోటి

ఆంధ్రప్రదేశ్ నుంచి జరుగ నున్న రాజ్యసభ ఎన్నికలో కాంగ్రెస్‌కు లభించే వాలుగు సీట్లకు పోటాపోటీగా వుంది. మొత్తం ఆరు సీట్లలో రెండు తెలుగు దేశానికి లభిస్తాయి. వాటిలో ఒకదానిని సి.పి.ఐ తమ నాయకుడు నల్లమల గిరిప్రసాద్‌కు ఇవ్వమని కోరుతున్నది.ఆ బేరసారాల్లో ఎన్.టి.ఆర్ నిర్ణయమేమిటో ఇంకా తెలలేదు.

కాంగ్రెస్‌కు సంబంధించి మాత్రం హేమా హేములు ఎందరో తాపత్రయ పడుతున్నారు. ఎన్ఎస్ రంగా, కావూరి, రాయపాటి, సర్వా రాయుడు చౌదరి,గంగుల ప్రతాప్ రెడ్డి, మారా కుమారి, రత్న కుమార్, ఆనం సంజీవ రెడ్డి, రాజమోహన్ రెడ్డి..... ఇట్లా అనంతంగా సాగిపోతున్నది జాబితా. కావూరు మరొక ప్రక్క, తమ పంగతేమిటంటున్నది ఇటు ముఖ్య మంత్రి అటు ప్రధాన మంత్రి కూడా మనసులో మాట బయటపెట్టేవారు కాక పోవడంతో ఆశిస్తున్న వారందరి పరిస్థితి ఊగిసలాటగానే వుంది.

అసమ్మతి నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి కవీనం ఒక్క సీటు విషయంలోనైనా తన మాట నెగ్గించుకోనేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఈ ఎంపికలోనూ ముఖ్యమంత్రి ఇష్టానుసారం నిర్ణయాలు

కొరవ 6 పేజీలో

మాలతీ చందూర్‌కు పురస్కారం



దేశ భాషలలోని సాహిత్య సంస్కృతులను సమైక్య పరిచే భారతీయ భాషా పరిషత్తు ఏటా ఉత్తమ రచనలకు, రచయితలకు జరిపే ప్రతిష్టాత్మకమైన పురస్కారం 1990 కి తెలుగు నవలా రచయిత్రి జర్నలిస్టు డాక్టర్ మాలతీ చందూర్ అందుకోబోతున్నది. ఆమె "హృదయనేత్రి" నవల పురస్కారానికి ఎన్నికైంది. మార్చి ఆఖరి వారంలో కలకత్తాలో జరిపే పరిషత్ సమావేశంలో పదకొండు వేల

కొరవ 6 పేజీలో

తల్లి కామాక్షి
ఆశీర్వచనంతో
పదకొండేళ్ళపాటు
నెల్లూరీయుల సేవలో
పునీతులమైనాం!
సరసమైన ధరలకు
స్వచ్ఛమైన నాణ్యతతో
వందలాది సుందర
భవనాల నిర్మాణానికి
స్టీలు, సిమెంట్
సరఫరా చేసి
నవనాగరిక
నెల్లూరు నగర
నిర్మాణంలో
మావంతు కృషి
సవినయంగా
చేశాం, చేస్తున్నాం!
ఈ పన్నెండవ
పుట్టిన రోజునాడు
మమ్మాదరించిన
వారందరికీ
వందనాలు!

సింహపురీయుల సేవలో పుష్కర ప్రారంభం!
ఆదరించిన వారందరికీ అభివందనం!!

మార్చి 12 మాకు పుట్టినరోజు

కామాక్షి స్టీల్స్

ఫోన్స్ : 25575 , 27687 రెసి : 25727 (KRK) ; 25309 (GPR)

హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు : జి.సి., జి.పి., బి.పి., షీట్స్, తార్‌స్టీల్స్, ఆంగిల్ అయిరన్ ఛానల్స్, ప్లాట్స్, రాడ్స్, రౌండ్స్ మొదలగునవి

నెల్లూరుజిల్లా డంప్ స్టాకిస్టులు : కేసోరామ్ అజంతా సిమెంట్ (బిర్లా తయారీ)

భారీ కట్టడములు, ఫ్యాక్టరీలు, థియేటర్లకు సిమెంట్ అందుబాటైన ధరలకు సప్లయిచేయుట మా ప్రత్యేకత

ఆర్థిక ఛాందసాల చెర నుంచి దేశానికి విముక్తి లభించింది!

వినడానికి అతిగా వుంద వచ్చుగాని. మన్‌మోహన్ సింగ్ భారత దేశానికి ఆర్థిక స్వాతంత్ర్యం తెమున్న మహాసుభావుడి వలె కన్పిస్తున్నారు. రాజకీయ చెర నుంచి దేశాన్ని రక్షించడానికి గాంధీ, నెహ్రూ వంటి వారు దశాబ్దాల తరబడి అవిశ్రాంతంగా పోరాడితే, పాత కంటే పాతిక పేజీల బడ్జెట్ పత్రం రూపకల్పన ద్వారా మన్‌మోహన్ సింగ్ దేశాన్ని ఆర్థిక ఛాందసాల బందిఖానా నుంచి విముక్తి చేసారు. నల్లదొ ఏళ్ళుగా అధికారులు తమ అతి తెలివితో భారత ఆర్థిక వ్యవస్థను రకరకాల చట్టాలు, నిబంధనలు, మ్యానెన్స్ కల్పించే విధానాలతో పంజరం పాలుజేశారు.



కాళ్ళూ చేతులు కట్టిపారేసి కుంటి నడకలు నడవడానికి కూడా వీలులేని పరిస్థితి కల్పించారు. పరిశ్రమలు తుమ్మినా, దగ్గినా తమ దగ్గర లైసెన్సు తీసుకోవాలని ఆంక్షలు విధించి, అవినీతి పెంచి, యాతనలు పెట్టారు. భారత దేశంలో పరిశ్రమ స్థాపించాలనే ప్రతిపాదన వస్తేనే విదేశీ సంస్థలు, విదేశాలలో వుండే భారతీయులు, అమ్మబాబోయ్ అని భయపడి పారిపోయే పరిస్థితి కల్పించారు. సంక్షేమం పేరుతో అనుత్పాదక సబ్సిడీలను, సోషలిజం పేరుతో అనవసర ఆటంకాలను కల్పించి భారత ఆర్థిక రంగాన్ని ఎద్దుల బండ్ల కాలం నుంచి అడుగు ముందుకు కదలకుండా నిలిపి వుంచారు. రాజకీయ నాయకుల ఆశ్రయం, లంచాలు ఇచ్చే తెంపు వుంటే తప్ప పరిశ్రమలు పెట్టే అవకాశం లేకుండా చేశారు. దీనివల్ల దేశానికి జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. ఈ తప్పులన్నింటినీ సరిదిద్దడానికి, పట్టాలు తప్పిన ఆర్థిక రైలును గాడిలో పెట్టడానికి మన్‌మోహన్ సింగ్ చేసిన తొలి ప్రయత్నమే 1992 - 93 బడ్జెట్.

ఈ బడ్జెట్‌ను కేవలం ఈ ఏడాది ఆదాయ, వ్యయాల రూపంలోనే ; పన్నుల రాయితీ ల ర నాపంలే పరిశీలించి ప్రయోజనం లేదు. ఆ లెక్క ప్రక్కలలోనూ ఆయన మార్పు, చేర్పులు చేసినప్పటికీ, బడ్జెట్ పేరుతో ఆయన చేసిన ఆర్థిక సంస్కరణలే ఘనంగా చెప్పుకోదగినవి. సంస్కరణలను విడిగా కాక, సాధారణ బడ్జెట్ రూపకల్పనలో భాగంగానే జరిపించాడాయన.

ఈ ఏడాది బడ్జెట్ వ్యయం మొత్తం లక్షా 19వేల 87కోట్లు;

బడ్జెట్ పరిశీలన

ఆదాయం లక్షా14వేల 215 కోట్లు. బడ్జెట్ లోటు 5389 కోట్లు. ఇటు ఆదాయం, అటు ఖర్చులు రెండింటిలోనూ పెద్ద హెచ్చింపులు చేయకుండా జాగ్రత్త పడ్డారు ఆర్థికమంత్రి . గత సంవత్సరం ప్రణాళికేతర ఖర్చు 80వేలా 70 కోట్లయితే ఈ ఏడాది 84,475 కోట్లు మాత్రమే. ఈ అదనపు మొత్తం కూడా, ప్రభుత్వం చెల్లించవలసిన వడ్డీలని ఆర్థిక మంత్రి ప్రకటించారు. కేంద్రం ఏటా దాదాపు 35 వేలకోట్ల రూపాయల వడ్డీలు చెల్లిస్తుంటుంది.

ప్రణాళికా పెట్టుబడి గత ఏడాది 33032కోట్లయితే ఈ బడ్జెట్‌లో 34వేలా 612కోట్లు. పెరుగుదల కేవలం 1580 కోట్లు. ప్రణాళికా పెట్టుబడి అంటే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం వెచ్చించే వ్యయం అన్నమాట. అయితే ఇందులో సగభాగం మళ్ళీ సంబంధిత కార్యాలయ నిర్వహణ, జీతాలకే సరిపోతుంది.

బడ్జెట్ లోటును తగ్గించడంలో ఆర్థికమంత్రి అద్భుత ప్రతిభ చూపారు. గత సంవత్సరం కంటె 2330 కోట్లు తగ్గించారు. బడ్జెట్ లోటును పూర్చడానికి పన్నులు వేయాలి. లేదా నోట్లు ప్రింట్ చేయాలి. ఇవి రెండూ ద్రవ్యోల్బణాన్ని పెంచే చర్యలే. అందువల్లే ఆయన లోటును వీలైనంతమేర తగ్గించారు. చెప్పుకోదగ్గ విషయమేమిటంటే, బడ్జెట్ లోటును తగ్గించినా పన్నులు మాత్రం వేయలేదు. పైపెచ్చు తగ్గించి పారేశారు. ఇందిరాగాంధి కాని, జవహర్‌లాల్



నెహ్రూ కాని తమ జీవిత కాలంలో కనీసం కల కూడా కనని రీతిలో పన్నులు తగ్గించడం ద్వారా ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు నాంది పల్కాడు మన్‌మోహన్ సింగ్. ఇందిరాగాంధీ పాలనలో దిగుమతి సుంకం (కస్టమ్స్ పన్ను) 300శాతం వరకు ఉండేది.

కొరవ 12 పేజీలో

ప్రత్యక్షంగా రాయితీలు – పరోక్షంగా 'త్యాగాలు' !

92-93 సంవత్సరం బడ్జెట్ వార్తలు వినగానే ఎవరికైనా సంతోషం కల్గితీరుతుంది. దేశం ప్రస్తుతం వున్న గడ్డు పరిస్థితులలో పన్నులలో రాయితీలు, సౌకర్యాలు, కల్పించడం ప్రశంసనీయ విషయం. ఈ రాయితీలలో ప్రథమమైనది –ఆదాయపు పన్ను పరిమితిని 28వేల రూపాయలకు పెంచడం. పరిమితి పెంచడంతో పాటు పన్ను లెక్కింపుకు క్లిష్టమైన పద్ధతులను తీసివేసి మూడే మూడు అంచెల స్లాబ్ విధానం ప్రవేశపెట్టారు. 20వేల నుంచి 50వేల వరకు 20శాతం; 50నుంచి లక్షవరకు 30శాతం ; అంతకు పైబడిన ఆదాయానికి 40శాతం పన్ను విధించే పద్ధతి ప్రవేశపెట్టబడింది. ఆదాయం 50వేల లోపు వుండే 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు పన్ను చెల్లింపులో 10 శాతం రాయితీ కల్పించారు. ఉద్యోగాలు చేసే మహిళలకు స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని 12నుంచి 15వేలకు పెంచారు. కళాకారులకు, రచయితలకు సెక్షన్ 88క్రింద రాయితీని 20 నుంచి 25శాతానికి పెంచారు. సంపద పన్ను పరిమితిని 15లక్షలకు పెంచి, పన్నును 1శాతంగా క్రమబద్ధీకరించారు. షేర్లు వంటి . వాటిని సంపద పన్ను నుంచి మినహాయించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా ఉద్యోగవర్గాలకు ఒక్కసారిగా ఇన్ని రాయితీలు కల్పించిన ఆర్థిక మంత్రిని అభినందించి తీరాలి. మన్‌మోహన్ సింగ్ సమర్థుడైన ఆర్థికవేత్తేకాదు తెలివైన రాజకీయవేత్త కూడా అని ఈ బడ్జెట్ నిరూపించింది.

దేశావసరాలకు అనుగుణంగా ప్రజలు కొన్ని త్యాగాలు చేయవలసి వుంటుందని ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావు,ఆర్థికమంత్రు లిరువురూ అప్పుడప్పుడు హెచ్చరిస్తూ వుండినారు. అయితే తాము 'త్యాగాలు చేస్తున్నామన్న' విషయం తెలియకుండానే ప్రజల చేత త్యాగాలు చేయించే విధంగా, అద్భుత నైపుణ్యంతో బడ్జెట్ ను రూపొందించారు ఆర్థికమంత్రి. 80సిసిఎ, 80సిసిబి సెక్షన్ల రద్దు ఈ ధ్యేయానికి అనుగుణమైనవే. వీటి రద్దు వల్ల ఆదాయం పన్ను కట్టేవారు 50వేల రూపాయలు పొదుపు చేసుకొనే అవకాశం ఎత్తి వేశారు. 80ఎల్ సెక్షన్ సైతం రద్దయిపోయింది. డివిడెండ్లు, యుటిఐ పథకాలపై పన్ను రాయితీని రద్దుచేసి, పరోక్షంగా పొదుపును నిరుత్సాహపరిచారు. అయితే 88సెక్షన్‌లో జీవితభీమా, ప్రావిడెంటు ఫండ్ వంటి వాటిపై పన్ను రాయితీలు వుంటాయి. నేషనల్ హౌసింగ్ బ్యాంక్, మ్యూచ్యువల్ ఫండ్స్ నిర్వహించే పెన్షన్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే వారికి రాయితీలు లభిస్తాయి. ఒకవేట రాయితీ కల్పించినప్పుడు, మరొకచోట ఆ లోటును భర్తీ చేసుకోవడం అవసరమే కదా ? అయితే అటువంటి మార్పులు ప్రజలకు మ్రింగుడు పడకపోవడంలో ఆశ్చర్యం లేదు.

ఐ. సుందర రాజారావు
ఛార్టర్డ్ అకౌంటెంట్

ప్రిసంటివ్ పన్ను

ఇదొక కొత్త పన్ను వసూలు పద్ధతి. 5లక్షలలోపు వ్యాపార లావాదేవి వున్న వ్యాపారస్తులు (వ్యక్తులు మరియు అవిభక్త హిందూ కుటుంబాలు మాత్రమే) ఒక డిక్లరేషన్ ఇచ్చి రూ.1400ల పన్ను కడితే చాలు. వారి జోలికి ఏ ఇన్‌కంట్యాక్స్ అధికారి వెళ్ళడు; అకౌంట్ పుస్తకాలు అడగరు. ఈ పద్ధతిలో పన్ను కట్టేందుకు నిర్ణయించుకునే స్వేచ్ఛ వ్యాపారస్తుడిదే. అది వద్దని, మామూలు పాత పద్ధతిలో

కొరవ 10 పేజీలో

పినాకిని తీరం

మొదలూ కాదు – ముసలమూ కాదూ !

తెలుగుదేశం పార్టీలో విభేదాలు పైనుండి క్రింది వరకు వీధిన పడుతున్నాయి. ముసలం దశకు చేరుకోలేదు; చేరుకోవడానికి ఎక్కువ కాలమే పట్టవచ్చుగాని, చీలికలు మాత్రం ఏనాడో మొదలయ్యాయి ముదురు తున్నాయి. సాధారణంగా ఏ పార్టీలోనైనా అధికారంలో వుండగా ప్రబలమయ్యే ముఠాల పోరు, అధికారంలో లేకుండా, పార్టీ బలహీనంగా, నీరసంగా వున్న నేటి సమయంలో తెలుగుదేశంలో ప్రకోపించడం ఆ పార్టీ విశిష్టతల్లో ఒకటి అనుకోవాలి!

రాష్ట్ర స్థాయిలో పార్టీ కార్యదర్శి శ్రీ ఇంద్రారెడ్డి మొదటి పెట్లదిమ్మ పేల్చాడు; తెలుగుదేశంలో కాంగ్రెస్ సంస్కృతి, ముఠాల పెత్తనం ఎక్కువైందని పేర్లు పేర్కొన కుండా ఆరోపించారు. దానికి జవాబన్నట్లు పార్లమెంటులో టిడిపి పార్టీ నాయకుడు శ్రీ భూపతిరాజు విజయకుమారరాజు ఒక బాంబే విసిరాడు. నిజమే –పార్టీలో కాంగ్రెస్ సంస్కృతి గలవారున్నారు. స్వాతంత్ర్యయోధుల కుటుంబాల నుండి వచ్చినవారు, దేశం కోసం త్యాగం చేసిన కుటుంబాలకు చెందిన వారున్నారు. నా మటుకు నేను అటువంటి కుటుంబం నుండి వచ్చిన వాణ్ణి; కాంగ్రెస్‌లో వుండిన వాణ్ణి; నాలాంటి వారిలో కాంగ్రెస్ సంస్కృతి లేకుండా ఎట్లా పోతుంది? పార్టీకి ద్రోహం చేయడం తప్పుగాని, కాంగ్రెస్ సంస్కృతి వుండడంలో దోషమేముంది? అనే ధోరణిలో విజయకుమార్ రాజు సుదీర్ఘమైన పత్రికా ప్రకటనచేశారు. అంతటితో వూరుకోకుండా ప్రధాని పి.వి. కొన్ని మంచి పనులు చేస్తున్నారని కూడా ఆయన వెలిబుచ్చాడు. పార్టీ అగ్రనాయకుడు ఎన్టీరామారావు పట్ల తనకు భక్తి విశ్వాసాలు ఏ మాత్రం సడలలేదని సాంత్వనంగా ఒక మాటన్నాడు.

అన్యాపదేశంగా ఇంద్రారెడ్డి చేసిన ఆరోపణలు ఎవరి నుద్దేశించే ఏమో తెలియదు; అది విజయకుమార రాజుకు కాస్త చురుకు కల్గించి వట్లుంది. నంద్యాల సీటులో పి.వి.కి పోటీ పెట్టకుండడంలో తన పాత్ర వుందనే అపోహను ఖండిస్తూ మనస్సులో దాచి వుంచుకున్న అక్కసునంతా ఒక్కసారి కక్కివేశారు. వీళ్ళిద్దరి మధ్య వ్యక్తిగతంగా అభిప్రాయ భేధాలున్నాయో, లేక వీరి వెనుక పార్టీలోని అజ్ఞాత శక్తులేమైనా వుండి పని చేశాయో తెలియదు కాని, ఇప్పటి వరకు క్రమశిక్షణ వున్న పార్టీగా భావింపబడుతుండిన తెలుగుదేశంలో ఎన్నిలుకలుకలు వుండేది పత్రికా

కొరవ 10 పేజీలో

శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానము
జొన్నవాడ క్షేత్రము : : నెల్లూరు జిల్లా

వేలం పాటల ప్రకటన

ఈ క్రింద సూచించిన వేలం పాటలు 13.3.92 తేదిన సాయింత్రం 4 గంటలకు దేవస్థానం ప్రాంగణములో కార్యనిర్వహణాధికారిచే గాని లేదా వారిచే అనుమతించబడిన వారిచే గాని, నెల్లూరు దేవాదాయశాఖ సహాయ కమీషనరు లేదా వారిచే అనుమతింపబడిన వారి సమక్షమున జరుపబడును.

కొబ్బరి చెక్కల సేకరణ హక్కు 1.4.92 తేది నుండి 31.3.93 తేది వరకు ఒక సంవత్సరము

2. తలనీలాలు ప్రోగుచేసుకొను హక్కు 1.4.92 నుండి 31.3.93 వరకు ఒక సంవత్సరము.

3. ప్రసాదములను విక్రయించుకొను హక్కు 1.4.92 తేది నుండి 31.3.93 వరకు ఒక సంవత్సరము

4. జొన్నవాడ గ్రామ సర్వే నెం. 15/2, 18/2, విస్తీర్ణము ఎ 6.00 లు మామిడి తోటలోగల చెట్ల ఫలసాయము 1.4.92 తేది నుండి 31.3.93 తేది వరకు 1992-93 సంవత్సరమునకు.

5. దేవస్థానమునకు కావలసిన టిక్కెట్లు పుస్తకములు వగైరా 1992-93 సంవత్సరమునకు ప్రింటు చేసి సప్లయిచేయుటకు.

జొన్నవాడ
1.3.92

జి. కేశవులు యం.ఏ., బి.ఎల్.,
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి.


CARRINA

CROWN-TV
With Technical assistance from NEC Japan
అథరైజ్డ్ డీలర్: నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు
స్టీరియో సౌండ్స్
ట్రంక్‌రోడ్, నెల్లూరు
ఫోన్: 5428

జమీన్‌రైతు
శాసనం అవసరం

ఈ శతాబ్దానికి దేశ జనాభా నూరు కోట్లు దాటుతుందని అంచనా. స్వాతంత్ర్యం వచ్చిన నాటికి మన జన సంఖ్య ముప్పయ్ కోట్లు. ఇంచు అర్ధశతాబ్దికాలంలో జనాభా మూడు రెట్లు అవుతున్నదన్నమాట. గుంటి పగిలే పెరుగుదల ఇది !

భోజ్యోత్పత్తి పెరిగింది; నిత్యజీవితావసర వస్తువుల వుత్పత్తులూ పెరుగుతున్నాయి; అన్ని రంగాలలో అద్భుతమైన ప్రగతి వుంది. స్వాతంత్ర్యం వచ్చిన నాటికి నేటికీ – మరీ, ఇరవై ఒకటవ శతాబ్దం అరుగిటే నాటికి – దేశ స్వరూపమే పొల్కుకోలేనంతగా మారిపోతుంది. కాని, ఏం ప్రయోజనం – ఉత్పత్తులన్నిటినీ తలదన్నే విధంగా జనాభా వుత్పత్తి ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్నది. అందువల్లనే అన్ని కొరతలతో దేశం అణగారిపోతున్నది; సహాయానికి, దిగుమతులకు ఇతర దేశాల వంక చూడవలసి వస్తున్నది. ఆదాయం ఎంత పెరిగినా ధరల పెరుగుదల ముందు దిగదుడు పై పోతున్నది.

ఈ అభివృద్ధి సద్యఃఫలాలు ప్రజల అనుభవానికి రావాలంటే, దేశం సుభాంతులతో తానుతిని ఒకరికి పెట్టగలిగిన గౌరవ స్థితికి రావాలంటే, కుటుంబ నియంత్రణ తప్ప వేరొక మార్గం లేదు. ఆ విషయంలో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నది; కోట్లకు కోట్లు ఖర్చు పెరుతున్నది; కుటుంబ నియంత్రణ పాటించిన వారికి బహుమతులే కాదు, ఇతరత్రా కూడా ఎన్నో ప్రోత్సాహకాలిస్తున్నది. కాని కేవలం ప్రచారంతో ప్రయోజనం లేదని తేలిపోయింది. స్వచ్ఛందంగా కుటుంబనియంత్రణ నమ్మకం లేకుండా పోయింది. కొన్ని వర్గాల వారు తమంత తాముగా తమ అభివృద్ధి కీలకం అందులోనే వుందని గ్రహించి తమకు తామునే అమలు జరుపుకుంటున్నారు. కుటుంబ పెనుభారంతో క్రుంగిపోతున్న తోటి వారిని చూచి ఆ దుర్గతి తమకు కలగకూడదనే వివేకంతో ముందుకు వస్తున్న బలహీన వర్గకుటుంబాల వారు-వున్నారు. కాని మతాలు, శాస్త్రాలు , ఆచారాలు కుటుంబనియంత్రణకు విరుద్ధమనే మూఢులు, రేవుడిచ్చే దానికి మనమేం చేస్తామనే అజ్ఞానులు, ఆడపిల్లో మగపిల్లవాడో కావాలని సంఖ్యతో నిమిత్తం లేకుండా వుత్పత్తి చేస్తూపోయే వారి మీద కుటుంబ నియంత్రణ ప్రచారప్రభావం ఏ మాత్రం లేదు. స్వచ్ఛందంగా కుటుంబ నియంత్రణ అమలు అసాధ్యమని రుజువైపోయింది. తటపటాయింపు లేకుండా, మొనమేపాలు లెక్కించకుండా ఇద్దరి కంటే ఎక్కువ మంది బిడ్డలను కనరాదని శాశ్వతమని శాసనం చేస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లేదు; అంతకంతకూ పెరిగి పోతున్న జనాభా భారాన్ని దేశం మోయలేదు!

కాంగ్రెస్ కుంభమేళ

ఏప్రిల్ 15వ తేది తిరుపతిలో కాంగ్రెస్ కుంభమేళ జరుగనున్నది. అఖిల భారత కమిటీ సమావేశాలను అత్యంత భారీ ఎత్తున నిర్వహించడానికి శరవేగంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి. తిరుపతి శివార్లలోని ఎందిపోయిన 187 ఎకరాల సువిశాల అవిలాల చెరువులో సమావేశాలు నిర్వహించబడుతున్నాయి. స్వాతంత్ర్యానికి పూర్వమైతే ఎవసిసి సమావేశాలు ప్రజల పందుగగా జరిగేవి. యావద్భారత దేశంలో జాతీయ భావాన్ని ప్రేరేపించడానికి అవి ఉపకరించేవి. గాంధీ, నెహ్రూ, పటేల్, నేతాజీ, తిలక్, ఆజాద్ వంటి హేమాహేమీలు వేదికపై ఆసీనులై దేశ భవిత్వాన్నినిర్దేశించే నిర్ణయాలు తీసుకొనేవారు. స్వాతంత్ర్యానంతరం తొలి సంవత్సరాలలోనూ ఎవసిసి సమావేశాలు ప్రజలను ఉత్తేజితులను చేసేవి. కాని క్రమక్రమంగా కాంగ్రెస్ పార్టీలో ఆ జీవశక్తి నశించింది. రాజకీయ పార్టీలలో బలియమైన పార్టీగా తప్ప, మరొక రూపంలో ప్రజలను ఆకర్షించే పాటవాన్ని కోల్పోయింది. ఇందిరాగాంధి హయాం వచ్చే సరికి ఎవసిసి సమావేశాలు కేవలం భజన కీర్తనోత్సవాలుగా మారిపోయాయి. ఇండియాయే ఇందిర, ఇందిరే ఇండియా అన్న జగద్విఖ్యాత భజనోక్తి పుట్టింది ఒక ఎవసిసి సమావేశంలోనే. రాజీవ్ గాంధీ తమిళనాయలోని మదుమలై నగర్‌లో జరిపించిన సమావేశమూ ఈ కోవకు చెందిందే !

కాంగ్రెస్ చరిత్రలో నెహ్రూ కుటుంబీకులెవరూ పాల్గొనని తొలి సమావేశం ఇది. ఆ దృష్ట్యా చూచినపుడు దీనికి విశేష ప్రాధాన్యత వుంది. పేరుకు జాతీయ సమావేశాలే కాని, జాతీయ స్థాయి కల్గిన నాయకుడు ఒక్కడూ లేని పరిస్థితులలో జరుగుతున్న సమావేశమూ ఇదే! మర్రి చెట్టు క్రింద మొక్కలు పెరగవన్న సామెతగా, నెహ్రూ కుటుంబం పెత్తనం పుణ్యమా అని కాంగ్రెస్‌లో మరే నాయకుడికీ జాతీయ నాయకత్వ స్థాయి, ఆ పేరు పామాచల పర్యంతం ప్రజలకు పరిచితులయ్యే అవకాశం లభించలేదు. కాల పరిస్థితుల కనుగుణంగా ప్రవర్తించి, దేశాన్ని పట్టి పీడిస్తున్న సవాలక్ష సమస్యలను సవివరంగా అధ్యయనం చేసి, పరిష్కారానికి మార్గాలన్వేషించి, ముందు రోజుల్లో కాంగ్రెస్ గమనాన్ని, తద్వారా దేశ మనుగడను నిర్దేశించే నిర్ణయాలు ఈ సమావేశంలో తీసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ జాతి ప్రయోజనాలకు అంకితమై పవిత్రమై గలదన్న విశ్వాసాన్ని ప్రజలలో, కార్యకర్తలలో కల్పించడానికి ఈ సమావేశాలు వేదిక కావాలి. అది జరగకుంటే ఈ సమావేశాలి రండగ. కాంగ్రెస్ వాదులకు ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన విహారయాత్రగా మాత్రమే మిగిలిపోతుంది.

జమీన్‌రైతు

6.3.1942

8 పేజీలు అణా

కొత్త పన్నులు

ఈపారి కేంద్ర ప్రభుత్వంలో 47 కోట్లు లోటు వస్తున్నందున ఈ క్రింది క్రొత్త పన్నులు విధించుటకు ప్రభుత్వం వారు తీర్మానించారు. వెయ్యి నుండి రెండు వేలు వచ్చే ఆదాయంలో మొదటి 750 మినహాయించి మిగతా దాని మీద రూపాయికి ఒక అణా వంతున పన్నులు చేయబడును. ఈ విధంగా పన్ను చెల్లించవలసిన వారు పన్నుకు 1 1\2 రెట్లు రబ్బు ముందుగానే డిపెన్సు సేవింగ్స్ బ్యాంకులో వేస్తే పన్ను చెల్లించ వనవరం ఉండదు. యీ డిపాజిట్ యిద్దానంతరం వరకు వాపసు రాదు. డిపాజిట్ మీద నూటికి 2 1/2 వడ్డీ ఇవ్వబడును. రు. 1500 నుండి రు 5000 వరకు రూపాయికి అర్ధణా, తర్వాతి రు 5000 లకు రూపాయికి 1కి మూడు కానులు . తర్వాత 5000మీద రు 0-1-2 రు 15000 ఆదాయంపైగా మిగిలిన మొత్తం మీద రు 1కి అణాకాని వంతున విధింపబడును. కార్యధర పెరగలేదు. కవరు రు 0-1-6 కు పెరిగింది. టెలిగ్రాం రు 1-4-0 నుండి రు 1-8-0కు , టెలిఫోన్ ట్రంక్ కాల్ రుసుం 100కి 10మొ. 20 వంతులకు పెరిగింది.

జిల్లా బోర్డు మీటింగు

28తేది కందుకూర్లో వైస్ ప్రెసిడెంటు గారి వరగాలలో జరిగిన జిల్లా బోర్డు మీటింగు చప్పగా ఉన్నా. చెంచురామాయుడు గారి దిన్నరు. ఇతర పార్టీలు మాత్రం ఉప్పగానే –కారు తియ్యగానే ఉన్నవి. కార్యక్రమంలో చెప్పతగిన విషయాలేమీ లేవు.

సెటి సినిమాలు

వినాయక టాలులో :– 'దేవత ' నడుస్తున్నది. సామాన్య జనం కంటె చదువుకొన్న వారే హెచ్చుగా వస్తున్నారు. రాజరత్నం పాట ఆకర్షణీయంగా వుంది.

కొత్తవాలులో :– భూకైలాస్ ఆడుతున్నది. 4వ తేది హిందూ మహమ్మదీయ ఘర్షణ జరగడం వల్ల బొత్తిగా హిందూ ప్రేక్షకావళి పోవడం లేదు. 5తెది 3గం. ల ప్రదర్శనం ఆడియున్న లేక నిలిపి పారెట గూడా.

50 ఏళ్ళ క్రితం ఈ వారం

ప్యూనిటివ్‌పన్ను

జరనవు పోలీసు ఖర్చులు వారి నివాసాలలో చేరి సాలుకు 48 వేలకు పెరిగింది. ఈ మొత్తం ఇంద్ర పన్నుల మీద వసూలు చేస్తారట. అసలే కట్టలేక చచ్చే బీద, బిక్కి ఎలా భరిస్తారండీ! సైన ఇది ఎన్ని సంవత్సరాలు మన నెత్తిన కూర్చుండుండో శివుని నెత్తిన గంగ మారిరి. ఒక మాట నెత్తికెక్కిందంటే తొలగించుకోవడం మహా కష్టం. తమిళనాడులో శివకాశి పారులు నలభై ఎనిమిది సంవత్సరాల నుండి ఈ ప్యూనిటివ్ పోలీసు ఖర్చును భరిస్తున్నారట.

హిందువుల దెరియల్ గ్రౌండులో (పూడ్చే స్మశానంలో శిలార్ అనే మహమ్మదీయ వాచరున్నాడని వ్యర్థీయ నరసమ్మ (తుపాకీ కాల్పులకు గురియైన) ఆక్షేపిస్తున్నది.

సూలూరుపేట

గత 28వ తేది వెన్నలగంటి రాఘవయ్య గారి అర్యక్షతన రాచరీయ మహాపధిగ్విజయంగా జరిగింది. ఇతే ఆంధ్ర పత్రిక అన్నట్లు యిది జిల్లా రాచరీయనధ కాదు.

లేగుంటపాడు

మార్చి 3 మాగ్రామానికి విచ్చేసియున్న క్రీమొవచందుల మొన ప్రత సమాప్తి 12-3-42తెదిన మా గ్రామంలో జరుగును. ఈ సంధర్భమున 5వేల మందికి అన్నప్రదానం చేయబడును. నెల్లూరు అనాధశరణాలయానికి ఒక బస్తా బియ్యం ఇవ్వబడును.

–ఎన్. శేము రెడ్డి

ఏ.సి.పార్కు రేడియో

సాయంకాలం ప్రశాంతంగా కూర్చొని, శ్రావ్యంగా విని, ఆనందం అనుభవించడానికి యీ పార్కు ఏర్పర్చది. కాని దీనికి ఎన్నో అంతరాయాలు, గోరుమట్టు మీద రోకటిపోటు వలె అసలు రేడియో శరీరం చెడిపోయినది. పార్కు పదిమందిని చేర్చడము, రేడియోవాణి వారిని తరిమివేయడమా ?

నెల్లూరు బజారు

బంగారం నవర1–8 39–12–0
నవర బంగారు నవరెత్తు 33–0–0
వెండి తు.1–8 0–13–0
మొలగొలుకులు పుట్టకు–8 74–0–0
కొత్తవి పుట్టి 8 84–00
పాత బియ్యం రు 8 6 1\4 తర్లు
కొత్తవి 8 7 1/4, 61/2 తర్లు
యర్రబియ్యం రు 1–8 7 3/4, 8

ప్రజలలో స్పందనలేదెందువల్ల?

నాయకుల పతనానికి బార్యత ప్రజలది కాదా అని 14 తేది సంచికలో సణుగురు శీర్షికను వ్రాసిన వ్యాఖ్య సముచితమైనది. అయితే ఇంత ధైర్యంగా, ఇంత వాదుల రాజకీయ నిజ విమర్శనాత్మకంగా నిజస్వరూపాలను బట్టబయలు చేస్తున్నా, ప్రజలలో చైతన్యం, మార్పు రావడం లేదేమ అని బాధగా వుంది. ప్రజలు ఎందుకింత నిర్వీర్యులైపోతున్నారు? నాయకులు ఎందుకింత దిగ జారిపోతున్నారు? ఏది దీనికి కారణం ?

కొన్ని పత్రికలూ నాయకుల కంటె నీచస్థాయికి పతనమై పోతున్నాయి. జిల్లాలో పేరు పొందిన ఒక నాయకుడు ఎన్నికల సమయంలో తనను అటకాయించి, కాల్చి చంపబోయారని అబద్ధం చెప్పి దినపత్రికలలో పెద్ద అక్షరాలలో ప్రకటించారు. అది తప్పుడు వార్త అని ఆ నాయకుడికి తెలుసు; ఆ వార్త వ్రాసిన విలేఖరికి తెలుసు; ప్రచురించిన వారికి తెలుసు; చదివిన మనకూ తెలుసు. కాని, ఎవరికి వారు ఏమీ పట్టనట్టే వుంది పోయారు. ప్రజలెవరూ ప్రతిస్పందించలేదు. రాజకీయవాదుల పతనావస్థను ప్రతిబింబించే ఇటువంటి సంఘటనలు మన కళ్ళ ఎదుట ప్రతిదిత్యం జరుగుతూనే వున్నాయి; మనం చూస్తూనే వున్నాం. ఈ పరిస్థితిలో మార్పు ఎప్పుడొస్తుందో.

– ఆవుల కొండయ్య
గూడూరు

నరమేధం నిలపలేరా!

బీహార్‌లోని గయజిల్లా బారా గ్రామంలో 37 మంది అగ్రవర్ణాలకు చెందిన పేదలను పరమ కిరాతకంగా

జనవాణి

చంపిన దుర్ఘటన నాగరికత మాయని మచ్చవంటిది. అడవిలోని క్రూర మృగాలు సైతం ఇంత పాశవికంగా ప్రవర్తించలేవు. మావోయిస్టుల పేరుతో పాత కక్షలు తీర్చుకోవడానికి ఈ నరమేధం జరిపించారు; గ్రామంలో నెత్తుటి వరద పారించారు.

మావో పేరుతో, కమ్యూనిజం పేరుతో దేశంలో జరుగుతున్న ఇటు వంటి నరమేధాలను ప్రభుత్వాలు నివారించ లేవా? చచ్చిన మావో సైతం సమాధిలో పెగ్గు పడేంత రాక్షసంగా కమ్యూనిస్టులు ప్రవర్తిస్తుంటే, మేధావులూ ఎమకువే ప్రజాస్వామ్య హక్కుల సంఘం పెద్దలు ఖండించ లేరా? కారంచేరు, చుండూరు సంఘటనల వలె దీనిని తీవ్రంగా పరిగణించలేదా? ఇంత ఘోరం జరుగుతుంటే ప్రభుత్వాలేమీ చెప్పన్నాయి ?

– జె. శ్రీనివాసులు రెడ్డి
కోవూరు

కంత మూయను నిధులు లేవా ?

సంతపేట, కన్యకల ఆవృతి ఎదురుగా రోడ్డుకు కన్నం పడివుంది. బైపాస్ లేని ఖర్మాన లారీ ట్రాఫిక్ అంతా ఈ రోడ్డు పైనే వెళ్ళాలి. లారీలు, ఇసుక ట్రాక్టర్లు రాకపోకలుస్తూ పరుగులు పెయుతుంటే స్కూళ్ళకు వెళ్ళే

కొరవ 8 పేజీలో

టెలిఫోన్ నంబరు మార్పు
మా టెలిఫోన్ నెంబరు 23529 నుండి 28029 కు మార్చబడినది. గమనించ ప్రార్థన.
శివరాం ప్రింటర్స్
నెల్లూరు.

చచ్చు విత్తనాల నర్సరీలు రైతుల కొంప ముంచుతాయి!

ఇటీవల ఉద్యాన పంటలైన, మామిడి, నిమ్మ, సపోటాయిలు, పసుపు, దానిమ్మ, రేగు తోటల వైపు రైతులు అమితంగా చూపుతున్నారు. ఈ పంటలన్నింటిలోకి అధిక పెట్టుబడి, నిరంతర యాజమాన్యం, అధిక లాభం వీటన్నింటి నిమ్మ. ప్రభుత్వం నుంచి ఎటువంటి సబ్సిడీలు, సాంకేతిక సహకారం లేకుండానే నెల్లూరు జిల్లాలో 15000 హెక్టార్లల్లో నిమ్మ తోటలను రైతులు పాగుచేస్తున్నారు.

జిల్లాలో నిమ్మరైతుల సమస్యలు అనేకం ఉన్నాయి. సాంకేతిక సలహాలనివ్వేందుకు నిమ్మసాగులో నూతన పద్ధతులు, అధిక దిగుబడి రకాలను అందించేందుకు ముఖ్యమంత్రి శ్రీ జనార్ధన రెడ్డి కృషి వల్ల నెల్లూరులో ఏర్పాటు చేయబడ్డ నిమ్మ పరిశోధనా కేంద్రం ప్రగతి అంతంతమాత్రంగానే ఉంది.

నిమ్మరైతుల సమస్యల్లో అతి ముఖ్యమైనది తమ పంటను గిట్టుబాటుధరకు అమ్ముకోలేక పోవడం. ఒక సీజన్‌లో ఎక్కువ ధర పలికిన నిమ్మకాయలు మరొక సీజనులో కోతకూలి కూడా రాక చెట్ల పాదుల్లోనే వదిలివేయబడ్తుంటాయి. ఇది నిమ్మ రైతులను కృంగదీస్తున్నది.

ఇటువంటి సమస్యను అధిగమించేందుకు నిమ్మపంట్లను ముది అపిలు తోటలు పెంచే రైతులే ఇండియా పోవడ్ము. అలాగే కేరళ రాష్ట్రంలో కొబ్బరిమిడి గింజలను ప్రాసెస్ చేసి, పప్పుగా తయారు చేసే ఫ్యాక్టరీల వల్ల కొబ్బరిమిడి సాగుచేసే రైతులు లాభపడుతున్నారు. పామాయిల్ తోటలు పెంచే రైతుల కోసం ప్రాసెసింగ్ కర్మాగారం తప్పనిసరి.

ఇవి గాక ఒక్కో ప్రాంతంలో అధికంగా పండే పంటలు ఉపయోగించు కొనేందుకు అనువైన చిన్న . మధ్యతరహా ఫ్యాక్టరీలు ఎన్నో ఉన్నాయి. మన రాష్ట్రంలోనే, మామిడి పల్పును గుజ్జుగాను, పానీయం గానూ తయారు చేసే పరిశ్రమలు ప్రభుత్వ రంగంలోనూ, ప్రైవేటు రంగంలోనూ ఉన్నాయి. మదనపల్లి దగ్గర విమ్‌కో హెక్టార్లల్లో నిమ్మసాగుచేస్తున్నారని తెలుసుకున్నాం. రైతులు శ్రమపడి పండించగలిగినా, వాటిని లాభసాటిగా మార్కెటు చేసుకోలేకపోతున్నారు. రైతులు తమ నిమ్మకాయలను, చెట్లమీద ఉండగానే అంటే కాపును మధ్య వర్తులకు అమ్ముతారు. మరి కొందరు తామే కాయలు కోయించి గూడూరులోని వ్యాపారస్తులకు అమ్ముతారు. నిమ్మకాయలు ఇక్కడ గ్రేడు చేయబడి నాణ్యత గల్గి, మచ్చలు లేని కాయలను ధిల్లీ, కలకత్తా బొంబాయి, బీహార్, నాగపూర్, లక్నో తదితర పట్టణాలకు లారీల్లోనూ, రైళ్ళలోనూ రవాణా చేయబడతాయి. అందువల్ల రైతుల సంగతేమోగాని మధ్యవర్తులు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారు. ఇక్కడ నుండి ధిల్లీకి కనీసం 7-8 వేలు లారీ బాడుగ ఉంటుంది. ప్రయాణంలో కొన్ని కాయలు చెడిపోతాయి. ఇవన్నీ పోను ధిల్లీలో నిమ్మకాయలను ఎంతకు అమ్ముతారో మీరే ఉహించుకోవచ్చు. ఇందువల్ల కూడా లాభపడేది మధ్యవర్తులే. రైతుకు సరియైన ధర రావటం లేదు. వినియోగదారుడేమో అధిక ధరకు నిమ్మకాయలు కొంటున్నారు.

> గూడూరు ఫ్యాక్టరీలో తీసిపారేసిన విత్తనాలతో నిమ్మమొలకలు పెంచుతున్నారు; ఇవి వాడితే రైతు పని గోవిందే!

అందువల్ల నిమ్మరసాన్ని, ఇతర నిమ్మపదార్థాలను తయారు చేసే ఫ్యాక్టరీ ఒకటి నెల్లూరు జిల్లాలో నెలకొల్పాలి. అందుకు నిమ్మరైతులందరూ కలిసి సహకార సమాఖ్యగా ఏర్పడి, ఫ్యాక్టరీని కూడా సహకార రంగంలోనే స్థాపించుకోవాలి. అందువల్ల లాభాలు తామే పంచుకోవచ్చు.

కొరవ 11 పేజీలో

పుస్తకం మా నేస్తం

—జయంపు కృష్ణ

వెదకండి వెదకండి
పుస్తకాల్లో
మీ మస్తకాల్లో
ఏముందో ? ఎంతుందో ?
సమాధానాలు; సమస్యల
పరిష్కారాల వరాలు
అందులో అందుకోండి ! –
పుస్తకాలు పిలుస్తున్నాయ్
వినండి; పలకరించండి
మనసులో పులకరించండి
అప్పుడు తెలుస్తుంది మీకు
పుస్తకం మా నేస్తమని

జీవితంలో వాస్తవమని –
ఎన్నాళ్ళి మౌన సంస్కృతి.
రాయిలా మానులా మన్నులా ?
అక్షర కవచాన్ని ధరించండి
ఈ ధరిత్రిని ఉద్ధరించండి –
అక్షరం మీ కిరీటమయితే
పుస్తకం మీ సింహాసనం
జాగు మీదే ! భవిత మీదే ! !
భరత భూమి మీరే మిదే !!
అందుకై శ్రమించండి
అమృతాన్ని సృజించండి

పదార్థంగా వారుకొని పరిశ్రమల స్థాపన అవసరం. అందులోనూ త్వరితంగా పాడైపోయ్యే పళ్ళ విషయంలో ఇటువంటి పరిశ్రమలు రైతుకు ఇటు గిట్టుబాటు ధర కల్పించడంలోనూ, అటు ఎంతో శ్రమ కోర్చి పండించిన పంట పాడైపోకుండామా చాలా సహాయకారిగా ఉంటాయి. హిమాచల్ ప్రదేశ్‌లో పండే ఆపిలు పండ్లను ముది పరార్థంగా వాడుకొనే పరిశ్రమలు లేనట్లయితే, ఆపిలు పండును మనం 10 పైసలకి కొనుక్కోవచ్చు లేదా లేదా (WIMCO) వారి టమోటా పేస్టును తయారు చేసే ఫ్యాక్టరీ రైతులకు ఎంతో లాభంగా ఉంది. మార్కెటు ధరతో సంబంధంలేకుండా అగ్రిమెంటు ధరను రైతులకు చెల్లిస్తున్నారు. అందువల్ల సీజనులో, మదనపల్లి నుంచి తిరుపతికి బస్సు మీద వేసుకొని వచ్చిన టమోటా గంపలను, కిందికి దించే కూలీలు కూడా రాక, బస్సు మాదనే వదలి వెళ్ళి రోజులు పోయి, రైతులు లాభపడుతున్నారు.

నెల్లూరు జిల్లాలో 1500

టెలిఫోన్ నంబరు మార్పు

మా టెలిఫోన్ నెంబరు 24564 నుండి 28164 కు మార్చబడినది. గమనించ ప్రార్థన.

డాక్టర్. పి. చంద్రశేఖరయ్య
రామలింగాపురం, నెల్లూరు - 524 003.


సణుగుడు

* భిక్షభూషణ్ కాదు - భారతరత్నే ఇవ్వాలి!

పాత్రికేయులకు, పాలిటి పియన్లకు స్థిరాభిప్రాయాలుండటం మంచిది కాదు. ఏ ఎండకా గొడుగు పట్టడం, ఏ గాలి కా చాప ఎత్తడం రాజకీయ వాదుల సక్సెస్ సూత్రమైనట్లే, ఎప్పటి కెయ్యది ప్రస్తుతము, అప్పటికా మాట లాడ గలగడం విలేఖరుల విజయ రహస్యం. చేతిలోని కలం చెప్పినట్లు వింటేనే జర్నలిస్టు రాణింపు కొస్తారు. నిన్న తిట్టిన వాడిని ఈ రోజు పొగడ వలసి వచ్చినా; మొన్న సర్వనాశనకారి అని అభిశంసించిన కార్యాన్ని రేపు సర్వమానవాళికి శ్రేయోదాయకమని ప్రశంసించాల్సి వచ్చినా మొరాయించనివ్వ పేనాను కదిలించడం విలేఖరి లాకికత్వానికి కీలకం అవుతుంది. ఈ స్లేటు పిరాయింపు విద్యలో, బొద్దు త్రిప్పి కరలో నేను మాత్రం ఎందుకు వెనక్కు తగ్గాలి చెప్పండి ?

క్రిందటి వారం ఇదే థిక్కిలో, ఇదే పేనాతో, ఇదే చేట, శేంద్ర ఆర్థికమంత్రి మన్‌మోహన్ సింగ్ ఆల్ వరల్డ్ బెగ్గర్స్ అసోసియేషన్ పెద్దరికం స్వీకరించి దగిన వాడని ప్రశాసను; భిక్షభూషణ్ బిరుదు ప్రదానం చేయమని కూడా సిఫార్సు చేసాను. అదే చేతితో, అదే పేనాతో, అదే మన్‌మోహన్ సింగ్ కు భారతరత్న పురస్కారం చేయడం సముచితమని ఇప్పుడు స్ట్రాంగ్‌గా రెకమెండ్ చేస్తున్నాను. ఇదేదో దేముడికి ఉత్తరం వ్రాసి పోస్టు డబ్బాలో వేయడం వంటిదని నాకు తెలుసు. మనం చెప్పేది అవతలివాడు వినించుకోని పక్షంలో సాధ్యాసాధ్యాలు పరామర్శించాలి కాని, అవతలివాడికి మనకు ఏ సంబంధమూ లేనప్పుడు సిఫార్సు చిటిలు ఎన్ని వ్రాసి పంపినా మనకు వచ్చే నష్టం ఏముంది? మనల్ని ఎవరూ అడగరనే కాని, అడిగితే జార్జిబుష్ కైనా జాబు వ్రాసి ఇవ్వమా ?

మన్‌మోహన్ సింగ్‌కు రాజకీయ ఆశలు లేవు కాని, అవి వుండి, స్వంత పార్టీ పెట్టుకుంటే మాత్రం హోల్‌టైం మధ్యతరగతి ఓట్లు ఆయనకు క్రుమ్మరించేస్తారు. మధ్య తరగతి మానిని బడ్జెట్ రూపకల్పనలో గుర్రు పెట్టుకొన్న తొలి ఆర్థిక మంత్రి తయారి బడాబడా కంపెనీలు ఆర్థికమంత్రుల ఒళ్ళో కూర్చుని తమ కనుకూలంగా లెక్కపక్కలు, చట్టాల మార్పులు



చేసుకుంటాయి. ఎవరు ఆర్థికమంత్రి అయినా వారికి వచ్చే నష్టం ఏమీ లేదు. సామాన్య జనం సంగతి ఎవరూ పట్టించుకోనవసరం లేదు – ఓట్ల సంఖ్యను బట్టి వారికి జరగాల్సిన మేలు వారు అడగకుండానే జరిగిపోతుంది. ఎటూ కాకుండా మధ్య నలిగిపోయిది మధ్య తరగతి ప్రజలే. మధ్యతరగతి ప్రజల అవసరాలపైన పన్నుల భారంమోపడమంటే ఆర్థిక మంత్రులకు

కొరవ 8 పేజీలో

నెల్లూరు రోడ్లకు మహర్దశ — కొత్తహాలు సెంటర్ సంగతి?

నెల్లూరు రోడ్లకు ఏదో మహర్దశ పట్టింది; ఒట్టి మహర్దశ కాదు – శుక్ర మహర్దశ. జనార్దన రెడ్డి గారు ముఖ్యమంత్రి కావడం, జెకొరెడ్డి వంటి తాజీ గోయింగ్ పొలిటిషయన్ ఎమ్మెల్యే కావడం జిల్లా సంగతి ఏమో కాని, నెల్లూరు టౌన్ రోడ్లకు మాత్రం బ్రహ్మరథంగా పనికి వస్తున్నది. జనార్దన రెడ్డి నెల్లూరు తొలి పర్యటనలోని రోడ్లకు పట్టివుండిన ఎలిన నాటి శని వదిలిపోయే సూచనలు కన్పించాయి. రాత్రికి రాత్రి ఆత్మకూరు బస్టాండు నుంచి ఎసి స్టేడియం వరకు రోడ్డను రిపేరు చేసి పారేశారప్పురు. రాష్ట్రపతి పర్యటన మద్రాసు బస్టాండు సెంటర్‌కు మోక్షం కల్గించింది. నేషనల్ హైవేపై నెల్లూరు మీదుగా పోయే వారెవరైనా ఒక్క క్షణం తాము పొరపాటున ఏ బిగ్ సిటిలోకో వచ్చేశామా అన్న భ్రమ కల్గిస్తుందా కూడలి! అగస్తుకు ముందు మద్రాసు బస్టాండు సెంటర్ సంగతి తెలిసిన వారెవరూ రాష్ట్రపతి పర్యటన ఫలాన్ని మర్చిపోలేరు.

మాగుంట సుబ్బరామిరెడ్డి తనయుడి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన ఏబిపిల పుణ్యమా అని ఏసి స్టేడియం నుంచి పోలీసాఫీసు సెంటర్ వరకు ఆక్రమణలన్నీ అదృశ్యమై పోయాయి. కస్తూరిదేవి విద్యాలయం కరస్పాండెంట్ గారి ఔదార్య ఫలం ట్రంకురోడ్డును మరింత విశాలం చేసింది.

ఇప్పుడు ప్రధానమంత్రి పర్యటన భయంతో అని అయ్యప్ప దేవాలయం నుంచి మద్రాసు బస్టాండ్ వరకు ట్రంకురోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేయడానికి ప్లాను వేస్తున్నారు.

సింహపురి

అయితే ఆక్రమణల తొలగింపు, వైశాల్యం పెంచే ప్రతిపాదనలు, ప్రయత్నాలన్నీ మద్రాసు బస్టాండుకు దక్షిణం జరుగుతున్నాయి తప్ప, ఉత్తరం వైపు ఎవరూ శ్రద్ధ పెట్టడం లేదు. ప్రధానమంత్రి కార్యక్రమం ఏ కనకమహల్ సెంటర్‌లోనో పెట్టివుంటే బాగుండేది. కాని, అది అటే నిర్ణయమై పోయింది.

న్యూటౌకిను సెంటర్ నుంచి కనకమహల్ కూడలి వరకు రోడ్డు వెడల్పు చేసే కార్యక్రమం చేపట్టడం తక్షణావసరం. ఈ పర్లాంగు దూరం ఆరుకు, మొత్తం టౌన్ ట్రాఫిక్ గమనాన్నే పీకాకు పరుస్తున్నది. పాదాజనం ఆక్రమణలను తొలగింపజేయడానికి అధ్యంతర పెట్టని జెకొరెడ్డి గారికి, సంపన్నులకే పరిమితమైన ఈ ఆరుకు రోడ్డు వెడల్పు ప్రతిపాదన ఇబ్బంది కల్గించదోయ్. జెకొరెడ్డి కాకుండా, మరొక ఎమ్మెల్యే వుండి వుంటే ఈ కార్యక్రమం అంగుళం ముందుకు జరిగేదికాదు. ఓట్ల భయం వుండే ఏ రాజకీయ వాదీ అందుకు నమ్మతించరు. ముత్తుకూరురోడ్డు ఆక్రమణల తొలగింపులో అప్పటి ఎమ్మెల్యేల తటపటాయింపు జ్ఞాపకం చేసుకుంటే, జెకొ చేసిన సాహసం అవగతమౌతుంది. అయినే మరి కొంచెం సాహసించి న్యూటౌకిన్ సెంటర్‌కు మోక్షం కల్గిస్తే నెల్లూరీయులు కృతజ్ఞతలు చెప్తారు.

చెళ్ళపిళ్ళ వర్ధంతి

ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవి శ్రీ చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి గారి వర్ధంతి సభ 2 తేది శ్రీ దుగ్గెట్టి రమణయ్య గారి అధ్యక్షతన జరిగింది. 'కాసుధ' దీని నిర్వాహకులు. డాక్టర్ అమృత వాక్కుల శేషకుమార్, నాటక రచన దాని ప్రాముఖ్యం అనే అంశం పై ప్రసంగించి, స్వర్గీయ చెళ్ళపిళ్ళ గోపక్పన్న వ్యక్తిత్వంకూడా శ్రీ పిని రెడ్డి

కొరవ 10 పేజీలో

కరెంట్ బిల్లుకు డబ్బు లేదట – హవ్వ !

కటిక చీకటిలో కావలి మునిసిపలాఫీసు

కావలి మునిసిపల్ కార్యాలయం కారు చీకటిలో కాపురం చేస్తున్నది. లైట్లు లేవు. ఫ్యాన్లు లేవు. కరెంట్ బిల్లు కట్టి ఎన్నినెలలైందో కూడా సిబ్బంది మర్చిపోయారట. విద్యుత్ సిబ్బంది మాత్రం జ్ఞాపకంగా, తేదులతో సహా వ్రాసి పెట్టుకున్నారు. అంతా కలిపి దాదాపు 10లక్షలు బాకీ; కట్టమని అడిగితే కాసులు లేవంటున్నారట. విద్యుత్ శాఖ విసిగిపోయింది. ఆఫీసుకు కరెంట్ తీసివేస్తే, బుద్ధి తెచ్చుకొని కట్తారని, లింకులు పీకిపారేసారు. కానీ కావలి మునిసిపల్ శాల్తీలు ఎంత గట్టి పిండాలో వారికేమి తెలుసు; లైట్లు లేకుంటే మాకేంటి సిగ్గు అని పెట్రోమాక్స్ దీపాలు పెట్టుకొని ఏకంగా కౌన్సిల్ సమావేశాలు నిర్వహించేస్తున్నారు. వాటికి బాడుగ అడిగితే లాంతర్లు పెట్టుకుంటారు. కిరోసిన్ అప్పు ఇచ్చినంతకాలం దిగులు లేదు కదా! అప్పటి వరకు కరెంట్ బిల్లు కట్టాల్సిన పనిలేదు !

కావలి మునిసిపల్ నేతలు మరీ ఇంత సిగ్గులేని వారై పోతున్నారేమిటండీ?

రాజ్యలక్ష్మి సభలు –రాజకీయ రగడ !

ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి వెంకటగిరి నియోజక వర్గంలో చేస్తున్న పర్యటనలు, జరుపుతున్న సభలు రాజకీయ వివాదాలకు దారితీస్తున్నాయి.

జనార్దనరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత నియోజక వర్గ ప్రజలతో నిత్య సంబంధాలు నెలకొల్పుకొనేందుకు తన సతీమణి తరచు వెంకటగిరి సందర్శించే ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలో ఎవరికి ఏ పని పడినా, నేరుగా ఆమెను కలిసి, విన్నవించి, పరిష్కరించుకోవడం ఆనవాయితీగా మారింది. మొదట మొదట ఆమె ప్రజలను కలసి మాట్లాడిపోవడం వరకే పరిమితమై వుండినారు. అందువల్ల ఎవరూ ఏమీ అభ్యంతరం పెట్టడానికి వీలు లేకుండా వుండింది. కానీ ఇటీవల ఆమె కార్యక్రమాలు సాక్షాత్తు ముఖ్యమంత్రి పాల్గొనే సభల వలె, అధికార ఆర్భాటాలతో జరిగిపోతున్నాయి.

జిల్లావార్తలు

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు సైతం ఆమె చేతుల మీదుగా జరిపించేస్తున్నారు. ఈ వారం లోనే ఆమె మూసా పేటలో రక్షిత నీటి పథకానికి శంకుస్థాపించారు. భీమవరంలో ఒక భవనం ప్రారంభించారు. తీర్థంపాడు, పలుగోడు, నిడిగల్లులలో మరి కొన్ని అధికార కార్యక్రమాలలో పాల్గొన్నారు. విపిటలు, సర్పంచ్‌ల సమావేశాలలో ప్రసంగించారు. ఆమె వెంట పోలీసులు, అధికారులు హాజరైనారు. సహజంగానే ఇది ప్రతిపక్షాలు అలజడి చేసే పరిణామమే. ఆమె ఇదివరకటి వలె ప్రజలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకునే వరకు పరిమితమైతే బాగుంటుందేమో !

గూడూరుకు 70పడకల ఆస్పత్రి

గూడూరు ఆస్పత్రిని 70 పడకల స్థాయికి విస్తరించడానికి 78 లక్షల ఖర్చుతో కొత్త భవనం నిర్మించబోతున్నారు. రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారి శ్రీ గురునాథరావు ఈ విషయం తెలిపారు. దక్కిలి లో 30 పడకల ఆస్పత్రి భవనాలు, అక్టోబరుకు పూర్తవుతాయని చెప్పారు.

కొరవ 12 పేజీలో

పెండిండ్లు

స్వభావంలో సౌమ్యత, వ్రాతలో సంయమనం, మాటలో మృదుత్వం, వ్యవహారాలలో సరళత, వృత్తిలో వ్యక్తిత్వం, వ్యక్తిగా వివాదరాహిత్యం, రాజకీయాల కలితమైన స్నేహ సౌహార్ద్రత, నిరాడంబరత మూర్తీభవించి విలేకరిత్వం నుండి వున్నతి నందిన 'ఆంధ్రజ్యోతి' హైదరాబాదు ఎడిషన్ సంపాదకుడు శ్రీ ఐ. వెంకటరావు తనయ అనూరాధ; గుంటూరు జిల్లా వాసి, కీ.శే. ఎన్. వెంకటేశ్వర రావు కుమారుడు, శ్రీ నాగళ్ళ మురహరి రావు మనుమడు రాధాకృష్ణ పరిణయం ఫిబ్రవరి 8 తేది హైదరాబాదు వాసవి కల్యాణ మండపంలో జరిగింది.

* * *

ఓ.ఎన్.జి.సి. ఛీఫ్ ఇంజనీరు శ్రీ పెరిచర్ల కృష్ణయ్య కుమార్తె, రాష్ట్ర ప్రభుత్వంలో డిప్యూటీ కార్యదర్శిగా రిటైరై తన విరామ కాలాన్ని స్వగ్రామం కుల్లూరులోని దేవాలయోద్ధరణకు కంకణం కట్టుకొని అవిశ్రాంతంగా కృషి జేస్తున్న పెద్దమనిషి శ్రీ దరిమడుగు కామయ్య దౌహిత్రి లక్ష్మి జగన్నాయకి; శ్రీ ఉంగరాల సెతురామయ్య కుమారుడు గోపీకృష్ణ వివాహం 9 తేది తిరుపతిలోని శ్రీ రాజరాజేశ్వరి కల్యాణ మండపంలో జరిగింది.

* * *

కాళహస్తి ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా తెలుగుదేశంను ఢీకొని మాజీ విజయుడై రాష్ట్రదృష్టిని ఆకర్షించిన మాజీ శాసనసభ్యుడు శ్రీ బి. చెంచు రెడ్డి పుత్రిక చెంచులత బి.ఎస్.సి.; కాళహస్తి కాలేజి లెక్చరర్ శ్రీ వి. రాజారెడ్డి కుమారుడు రాజశేఖర రెడ్డి బి.టెక్., పాణిగ్రహణం 9 తేది కాళహస్తి సిడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ భవనంలో జరిగింది.

* * *

నెల్లూరు పోలీస్ సూపరింటెంటెంటుగా మంచి పేరు పొంది, వున్నత స్థితిలో ప్రస్తుతం హైదరాబాద్‌లో వున్న పి. రాములు ఐ.పి.ఎస్. తనయ రేవతి; నిజామాబాద్ మునిసిపల్ ఛైర్మన్ శ్రీ సతీష్ సనాల్ తమ్ముడు సుభాష్ పరిణయం 16 తేది హైదరబాద్ దిబజీగా మాసబ్ ట్యాంక్ లోని బంజారా ఫంక్షన్ హాలు లో జరిగింది.

* * *

పొట్లపూడి స్వగ్రామమున్నరు, మత్స్య శాఖలో వున్నత పదవికి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిన అధికార భేషజం ఇసుమంత కూడా లేని సహృదయ మిత్రుడు శ్రీ పలగాని గోపాలరెడ్డి ఎం.ఎస్. సి., కుమార్తె, వ్యవసాయ పట్టభద్రురాలు వసంత వల్లి; విశాఖపట్నం శ్రీఆర్.కె.పి. రెడ్డి కుమారుడు ప్రవీణ్ రెడ్డి ఎం. కాం., ఎం.బి.ఎ. వివాహం 20 తేది నెల్లూరు ఇందిరాభవన్‌లో జరిగింది.

* * *

నియోజక వర్గ సమస్యల కోసం నిరంతరం కృషి చేసే నోరు గలిగిన

కొరవ 8 పేజీలో

ఇళ్ళ పన్నులపై అన్నిచోట్లా అలజడి !

మునిసిపల్ ప్రాంతాలలో ఇళ్ళ పన్ను పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలలో తీవ్రాందోళనను కలుగజేస్తున్నది. దీనిపై వెల్లడైన నిరసనను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పునరాలోచనలో పడినా, అది రద్దయ్యే వరకు తమ భయం తీరదనే ధోరణిలో వున్నారు ప్రజలు, మునిసిపల్ కౌన్సిలర్లు కూడా ! ఈ వారంలో కావలి, గూడూరులలోనూ ఇదే అభిప్రాయం వెల్లడైంది. కావలిలో అన్ని వర్గాల ప్రజలతో 29తేది పౌరసభ నిర్వహించారు. మునిసిపల్ ఛైర్మన్ డాక్టర్ ఎన్. ప్రభాకర నాయుడు అధ్యక్షించారు. పేద, ధనిక అనే తేడాను విస్మరించి, అందరిపై ఒకే తీరులో భారం మోపడాన్ని సమావేశంలో అందరు వక్తలూ నిరసించారు. ప్రభుత్వ నిర్ణయానికి ప్రతిఘటనోద్యమం నిర్వహించాలని తీర్మానించారు. పాత పన్నులపై 30శాతం పెంచి, సమావేశం ఇదే విషయంపై వేడివేడి చర్చ జరిపింది. పన్నుల పెంపు సర్వేలో అన్యాయం జరిగినట్లు భావిస్తే జిల్లా కోర్టులో కేసు వేయండని కమీషనర్ శ్రీ కె. వెంకట రామ రెడ్డి సూచించారు.

ప్రజాందోళనను గమనించి ప్రభుత్వం తగు విధంగా ప్రతిస్పందించడం మంచిది కాదా?

రాపూరు బ్యాంక్ దోపిడీయత్నం

రాపూరు టౌన్ లోని పినాకిని గ్రామీణ బ్యాంక్ బ్రాంచిలో 2వ తేది దోపిడీ యత్నం జరిగింది. రాత్రి సమయంలో ఎవరో దుండగులు కిటికీ కమ్మీలు విరగ గొట్టి, లోపలకు దూరారట. స్ట్రాంగ్ రూంలో వున్న లాకరును విరగ గొట్టడానికి విఫలయత్నం చేశారు. ఈ యత్నంలో లాకరు హ్యాండిలు మాత్రం విరిగింది. చివరకు నిరాశతో వెనుదిరిగినట్లున్నారు. ప్రక్క రోజు సిబ్బంది బ్యాంకు తలుపులు తీసిన తర్వాత ఈ యత్నం సంగతి బయటపడింది. పోలీసులు వచ్చి, పరిస్థితి పరిశీలించి వెళ్ళారు.

పినాకినీ గ్రామీణ బ్యాంకులు మారుమూల పల్లెల్లో కూడా వున్నాయి. కొన్ని గ్రామాలలో కనీసం దిట్టమైన భవనాలు కూడా లేవు. వీటి రక్షణకు ఏదైనా పథకం ఆలోచించి పెట్టుకోవడం అవసరం.

కాంట్రాక్టరే తగులబెట్టాడా ?

రాపూరు తాలూకా పర్లకొండలో నక్సలైట్లు తగులబెట్టిన సిమెంట్ గోడౌన్ సంఘటనకు సంబంధించి పలు రకాల వదంతులు వినవస్తున్నాయి. తెలుగు గంగ కాంట్రాక్టర్లు, అధికారులు కలగలిసి పరోక్షంగా ఈ ప్రాంతంలో నక్సలైట్ల కార్యకలాపాల ఉధృతికి తోడ్పడు తున్నారన్న వార్త మొదటనే విన్పడింది. ఇప్పుడు తాజాగా తెలుస్తున్న వివరాలను బట్టి సంబంధిత కాంట్రాక్టరు, తన పని అమలుకు మరి కొంత వ్యవధి తీసుకోవడం కోసం తానే గోడౌన్ తగులబెట్టించాడని ఒక ఆరోపణ వినవస్తున్నది. పోలీసుకూ ఇదే అనుమానం కల్గినట్లుంది.

స్వార్థం కోసం, సమాజ జీవనాన్ని విచ్ఛిన్నం చేసే అరాచక శక్తులను ప్రోత్సహించే వారి పట్ల పోలీసు కఠినంగా వ్యవహరించడం అవసరం.

అక్రమణాల పన్నులు సక్రమంగా దండితే చాలునన్నది ఒక సూచన. అయితే ఇది కావలి వరకే పరిమితం.
• టౌన్‌లో 1978నుంచి ఇళ్ళ పన్ను రివిజన్ జరుగలేదు.
గూడూరు మునిసిపల్ కౌన్సిల్

శ్రీ తల్పగిరి రంగనాథస్వామి వారి దేవస్థానం

రంగనాయకుల పేట, నెల్లూరు

వేలము ప్రకటన

RC.No.41/92, Dt 3.3.92

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయుట యేమనగా పై దేవస్థానములో 15.3.92 నుండి 31.3.93 వరకు ప్రసాదములు, కొబ్బరికాయలు విక్రయించు హక్కులకై 13.3.92 తేది ఉదయం 10.00గం.లకు బహిరంగ వేలము పాట పై దేవస్థానము కార్యలయములో జరుగును. పాటలో పాల్గొనదలచిన వారు ధరావత్తుగా రూ. 1,000/- చెల్లించి పాల్గొనవచ్చును. పాట ముగిసిన వెంటనే పాట మొత్తములో 1/3 వ వంతు చెల్లించవలెను. ఇతర వివరములకు ధరావత్తులు దేవస్థానము కార్యాలయములో గాని, పాట సమయమున గాని తెలుసుకొనవచ్చును.

Executive Officer,
Sri Talpagari Ranganadha Swamy Temple
Ranganayakulapet - NELLORE

WANTED COMPUTER

One Good Working conditionXT Preferably with Colour Monitor is required immediately Contact:

MALLI
C/o. ZAMINRYOT
NELLORE – 1 : PHONE : 27354

వంశీ కోచింగ్ సెంటర్ & రెసిడెన్షియల్ హై స్కూల్

పోస్టాఫీసు దగ్గర, 16/2780, రామలింగాపురం, నెల్లూరు – 3

పాలిటెక్నిక్ & APRJC ఎంట్రెన్స్ పరీక్షలకు తెలుగు & ఇంగ్లీషు మీడియంలో అత్యుత్తమ శిక్షణ

గత సంవత్సరం మా దగ్గర శిక్షణ పొందిన 25 మందికి 19 ర్యాంకులు

సీటు గ్యారంటీ ఇంటెన్సివ్ కోచింగ్
బాలబాలికలకు ప్రత్యేక హాస్టలు వసతి

Classes Starts on: 1st Batch: 25.3.92 2nd Batch: 28.3.92
3rd Batch: 8.4.92 4th Batch: 15.4.92

SV ads
చౌదరి, కరస్పాండెంటు

నెల్లూరు నలుచెరగుల్లో
విహార్యకుడు

రాజీవ్ విగ్రహం

మాజీ ప్రధాని, దేశ సమైక్యత కోసం బలియైన మహనీయుడు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని నెల్లూరు ఎ.సి. స్టేడియం ఎదురుగా నెలకొల్పుటకు నిర్మాణ కార్యక్రమం ప్రారంభమై శరవేగంతో సాగుతున్నది. ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు ఎ.ఐ.సి.సి మహాసభల సందర్భంలో ఏప్రిల్ 15,16,17 తేదులలో తిరుపతిలో మకాం చేసే సమయంలో ఆ మూడు రోజుల్లో ఏ రోజైనా ఆయన చేత నెల్లూరు లో రాజీవ్ విగ్రహాన్ని ఆవిష్కరింప చేయాలని ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధన రెడ్డి వుద్దేశ్యం.

అక్కడ స్టేడియం గోడ – పెద్దాస్పత్రి గోడ మధ్య ప్రస్తుత రోడ్డుతో కలిపి 104 అడుగుల వెడల్పున స్థలం వుంది. విగ్రహం స్థాపించే ఐలెండ్ చుట్టుకొలత 36 అడుగులు పోను ట్రంకురోడ్డు రాకపోకలకు ఒక వైపు 54 అడుగులు, ఇంకో వైపు 50 అడుగులు మిగిలి వుంటుంది. ఆ ప్రదేశంలో ఆ గోడ నుంచి ఈ గోడ వరకు తారు రోడ్డు వేస్తారు. అంటే ఇటు నుండి పోయే, అటునుంచి వచ్చే వాహనాలు కుడి ఎడమల వైపు యధేచ్ఛగా రాకపోకలు సాగించడానికి వెసలుబాటు వుంటుంది. విగ్రహ ప్రతిష్టాపన వల్ల రోడ్డు వెడల్పు తగ్గి, రాక పోకలకు ఇరుకవుతుందనే భయ సందేహాలకు ఏ మాత్రం ఆస్కారం లేదు.

రాజీవ్ విగ్రహం ఎత్తు పది అడుగులు వుంటుంది. క్రింది పీఠంతో కలిపితే మొత్తం ఎత్తు 16 అడుగులు. మద్రాస్ బస్టాండు వద్ద వున్న నెహ్రూ విగ్రహం ఎత్తు కూడా పది అడుగులేకాని, పీఠం ఎత్తు తగ్గిన దాని వల్ల, దాని మొత్తం ఎత్తు 14 అడుగులే వుంది. విగ్రహం ఐలెండ్‌కు అటు ఇటుగా కిడ్నీ ఆకారంలో రెండు చిన్న ఐలండ్లు వస్తాయుట. అందులో ఒకటి స్టేడియంకు, ఇంకొకటి గెస్ట్ హౌస్‌కో మరిదేనికో దారి తీసేవిగా వుంటాయట. మొత్తానికి ఈ నిర్మాణాలు వినూతంగా వుండబోయేట్లున్నాయి. సింహ పురి నగర సుందరి తన రూప లావణ్య విలాసాలతో పౌరుల హృదయాలను రంజింప చేయబోతుందనిపిస్తుంది.

రాజీవ్ గాంధీ విగ్రహ ప్రతిష్టాపన ఆలోచన ఈ నాటిది కాదు; నెహ్రూ విగ్రహ స్థాపన సమయంలోనే ఆరేడునెలల క్రితమే జనార్ధన రెడ్డి గారికి కలిగింది. అప్పుడు రాజీవ్ విగ్రహం లభ్యమయ్యేట్లుంటే దాన్ని మద్రాసు బస్ స్టాండు వద్ద నెలకొల్పడంబాగుంటుందనే తలంపు కలిగింది. ఆ ప్రదేశం తర్వాత టవున్‌లో ఏ సెంటరు తగింది అనే చర్చ వచ్చినపుడు కొందరు బైపాస్ రోడ్డు వద్ద అన్నారు; కొందరు కనకమహల్ సెంటర్ బాగుంటుందన్నారు; ఇంకొందరు అక్కడ తగినంత చోటులేదన్నారు. జనార్ధన రెడ్డి అప్పట్లోనే అన్నారు స్టేడియం వద్ద అయితే బాగుంటుందని. మనసులో ఒక అభిప్రాయం దూరితే సమయము సందర్భమూ చూసి అచ్చెరువు గొలిపే విధంగా అమలు జరిపే తత్వం జనార్ధన రెడ్డిది. అప్పుడు రాజీవ్ విగ్రహ స్థాపనకు, ఆవిష్కరణకు తిరుపతి కాంగ్రెస్ ఎన్నుకోవడంలోనే జనార్ధన రెడ్డి సమయజ్ఞత, సమర్ధత, కార్యసాధన విదితమవుతాయి.

ఇద్దరు మంత్రులు

జిల్లా మంత్రి జానకిరాం, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ సాంబశివరాజు 8వ తేది నెల్లూరు వస్తున్నారు. వ్యవసాయ ప్రదర్శన, ప్రణాళికా మండలి సమావేశం, ఉదయగిరి పర్యటన – కార్యక్రమాలు. మన మంత్రి 12 తేది వరకు వుంటారట; రాజు గారు మాత్రం 9వ తేది మద్రాసు వెళ్ళిపోతారు.

15వేల బస్ షెల్టర్‌కు ఇద్దరు మంత్రులు

తోటపల్లి గూడూరు మండలం సౌత్ ఆములూరులో ఒక బస్ షెల్టర్ ప్రారంభోత్సవానికి ఇద్దరు మంత్రులు హాజరౌతున్నారు. షెల్టర్ నిర్మాణ ఖర్చు – 15వేలు; సభల నిర్వహణ వ్యయం 5వేలు !

పోసేరాయికి విలువ వుందో లేదో చూసుకొని, కార్యక్రమాలు నిర్ణయించుకోవాలే తప్ప నల్లపురెడ్డి వారసత్వం స్వీకరిస్తే ఎట్లాగండి జానకి రాం గారూ ?

నెల్లూరికి సాహితీ వసంతం

ఫిబ్రవరి నెల నెల్లూరుకి సాహిత్య వసంతం అన్నారు డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారు– కవిత్రయ జయంతి ఉత్సవాల్ని ప్రారంభిస్తూ! తిక్కన పేర డెబ్బయ్ అయిదేళ్లుగా జరుగుతున్న ఈ సాహితీసమారాధన ఒక్క నెల్లూరుకే దక్కిన అరుదైన మహద్భాగ్యంగా ఆయన పేర్కొన్నారు. ఈ మాటలన్నీ అతిశయోక్తి లేని అక్షరరమ్యాలు.

ఫిబ్రవరి 29, మార్చి 1,2వ తేదుల్లోపురమందిరంలో డాక్టర్ సి. ఆనందారామం, డాక్టర్ పప్పు వేణు గోపాలరావు, డాక్టర్ కె. నరసింహారెడ్డి వంటి సాహిత్య దిగ్గంతులు చేసిన వ్లోషణలు, అందించిన రసమయ వ్యాఖ్యానాలూ హృదయోల్లాస కరంగా వుండినాయి.

తొలినాడు ''తిక్కన భారతం – సామాజికత"పై ప్రముఖ నవలా రచయిత్రి, తెలుగు రీడర్ డాక్టర్ ఆనందారామం మాట్లాడుతూ ఆనాడు స్త్రీలను గృహసీమలలోనే గాక రాజకీయాలలోనూ పావులుగా వాడుకున్నారంటూ వివరించారు. శవ దహనానికి సయితం నోచుకోని నిరుపేదలు ఆ నాడే ఉన్నట్లు దాఖలాలు చూపించారు. సభను శ్రీ కె.పి. నారాయణరావు అధ్యక్షించారు.

రెండవ రోజు ''శ్రీనాధుని భక్తి – పోతన శృంగారం" అనే అంశం పై డాక్టర్ పప్పు వేణుగోపాలరావు పెళ్లి భోజనం లాంటి రుచివంతమైన ప్రసంగం చేశారు. సభను శ్రీ ఇలపావులూరి కామేశ్వరరావు అధ్యక్షించారు.

మూడవ నాటి సభను పెద్దన కవితా వైభవ ఆవిష్కరణోత్సవమే అనవచ్చు. డా. కె. నరసింహారెడ్డి ''[illegible]" పై విమర్శనాత్మకమైన, గంభీరోపన్యాసం చేశారు. సభాధ్యక్షులు శ్రీ పి.వి.రమణారెడ్డి ప్రవరాఖ్యుని పాత్రను పెద్దన చిత్రించిన తీరును చక్కగా వివరించారు.

శ్రీపొట్లూరి సుబ్రహ్మణ్యం రచించిన 'ఆవేదనలు – అంత రంగాలు' 'విగురించిన గులాబి' అనే కథా సంపుటాలను శ్రీ దుగ్గాట్టి వెంకట రమణయ్య ఆవిష్కరించారు. ఈ పుస్తకాలను శ్రీ.కె.పి.నారాయణ రావు గారు మరునాటి సభలో చక్కగా సమీక్షించారు.

అద్దాల మహల్ ధ్వంసం

కోర్టు ప్రక్కన వున్న మాధవయ్య సన్స్ ఫర్నిచర్ షోరూం మీద 27 తేది రాత్రి పదిపదిహేను మంది రౌడీలు దాడి చేసి ధ్వంసం చేశారు. దాదాపు 25 వేలు నష్టం వుంటుందట. మాధవయ్య కుమారులు వ్యాపారంలో మునిగి తేలడం తప్ప ఇతర ధ్యాస లేని వారు; వివాద రహితులు. అద్దాల వ్యాపారం కూడా వారి ఇలాకాలోనే వుంది కాబట్టి తెల్లవారే సరికి ధ్వంసమైపోయిన వాటి స్థానే కొత్తవి బిగించి ఆ శిథిల స్థితిని ప్రజల కంటబడకుండా చూచుకున్నారు.

షాపులోని వుద్యోగికి ఏదో కుర్చీ రిపేరు విషయంలో ఎవరితోనో తగాదా వచ్చిందట; అది కొట్టుకొనే వరకు పోయింది. దాని పర్యవసానమే ఈ విధ్వంసం. పేర్లతోటి పదిపదిహేను మంది మీద పోలీస్ రిపోర్టు ఇవ్వబడిందట. పోలీస్ ఈ విషయంలో వుదాసీనం వహించదనే ఆశిస్తాము.

ఆ షోరూం నెల్లూరు టవున్‌లో సాటిలేని అందాల అద్దాల మహల్. దాన్ని ధ్వంసం చేయడానికి చేతులెట్లాడాయో మరి !

స్టోన్‌హౌస్‌పేట హత్య

స్టోన్‌హౌస్‌పేటలో 5వ తేది రాత్రి చిరతామూరు వేణు అనే స్థానిక రౌడీని, అతడి ప్రత్యర్థులు దారుణంగా పొడిచి చంపారు. వేణు, గతంలో హత్యకు గురైన తెలుగుదేశం కార్యకర్త శేఖర్ సోదరుడు. శేఖర్ హత్యకేసుముద్దాయిలలో ఒకరిని ఆ తర్వాత వేణు చంపాడట. అప్పటి నుంచి ఆప్రాంతంలో వేణు పేరు మోసిన రౌడీగా చలామణీ అవుతూ, మామూళ్ళు దండు కుంటుండి నాడట. ఇది గిట్టని స్థానిక రౌడీలు కొందరు పథకం పన్ని, 5తేది రాత్రి ఒక హోటల్ ముందు నిలబడి వున్నప్పుడు వేణును కత్తులతో పొడిచి చంపారు. 15పోట్లు వున్నాయట శరీరంపైన ; అక్కడికక్కడే చనిపోయాడు. ఈ హత్యకు నాయకత్వం వహించింది ఒక కాలేజి అటెండరట.

పెన్న వంతెనపై దారుణ ప్రమాదం

పెన్నానది వంతెనపై 6వ తేది సాయంత్రం 4గంటల సమయంలో జరిగిన ఒక ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించాడు. నలుగురు గాయపడ్డారు. ఒక బస్సు, ట్రాక్టరు ఢీకొనడం వల్ల ఈ దారుణం జరిగింది.

మాలతి చందూర్

(మొదటి పేజి కొరవ)

నగదు, ఒక సన్మాన పత్రం, ఒక జ్ఞాపిక ప్రదానం చేయబడుతాయి! గతంలో శ్రీ సి. నారాయణ రెడ్డి, కీ.శే. పుట్టపర్తి నారాయణాచార్యులు ఈ పురస్కారాన్ని అందుకున్న తెలుగు కవులు.

శ్రీ మతి మాలతీ చందూర్‌ను ఇరు రేట్‌తో సత్కరించిన విషయం పౌర కులకు విదితమే. ఆమెకు మా హార్దికాభినందనలు తెలియజేస్తున్నాము.

పదిలం

(మొదటి పేజి కొరవ)

జరిగితే తమ వర్గం అస్తిత్వం ప్రమాదంలో పడిపోతుందని ఆయన భయం. కాని చివరికి జరిగేది అదే అవుతుందన్నది పరిశీలకుల అభిప్రాయం.

గంగుల ప్రతాప్ రెడ్డి ఎఎస్ చౌదరి, హీరాకుమారిలకు ముఖ్యమంత్రి ఆమోద ముద్ర లభించవచ్చని భావిస్తున్నారు. నాలుగవ సీటు పివికి సన్నిహితుడైన తెలంగాణా బి.సి. నాయకులలో ఒకరికి లభించే సూచనలు కన్పిస్తున్నాయి.

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ.75/-
అర్థ సంవత్సర చందా రూ. 40

బహిరంగవేలము

కాలపరిమితి గడిచినప్పటికీ విడిపించన పద్దులు

1. యం. అమృత లాల్ జైన్, పాన్‌బ్రోకర్సు, పి.బి.యల్. నెం. 31ను 204 బజారువీధిన తిరుపతి వారి తాలూకు లోగా ప్రకటించిన ప్రకారం వేలము 9.3.92 తేది గాకుండా 15.3.92 తేది వుదయం 10 గంటల నుండి 204 బజారు వీధి తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

2. పి. నరేంద్రకుమార్ పాన్ బ్రోకర్స్, పి.బి.యల్. నెం. 150 రు 762 ఎ గిరిపురం తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడచినప్పటికి 20.9.90 నుండి 10.1.91 తేది వరకు గల విడిపించని పద్దులు సేలు కాటలాగులో ప్రకటించిన ప్రకారం 11.3.92 తేది న కాకుండా 16.3.92 మధ్యాహ్నంనుండి 762 ఎ గిరిపురం తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

3. జి. మాణిక్‌చంద్ పాన్ బ్రోకర్, పి.బి.యల్. నెం. 137 రు. 19.6.18 ఎ (19.6.18 ఎ) యన్.టి.వి. నగర్ రోడ్డు, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 2.7.90 నుండి 31.12.90 తేది వరకు గలవిడిపించని పద్దులు 23.3.92 తేది వుదయం 10 గంటల నుండి 19.6.1 ఎ, యన్.టి.వి. నగర్ రోడ్డు తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

4. యన్. కన్హయలాల్ చౌదరి పాన్ బ్రోకర్స్, పి.బి.యల్. నెం. 179 రు 14.3.306 బి.యన్.టి.వి. నగర్ రోడ్డు తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 9.7.90 నుండి 7.11.90 తేది వరకు గల విడిపించని పద్దులలో 23.3.92 మధ్యాహ్నం 2 గంటల నుండి 14.3.306 బి.యన్.టి.వి నగర్ రోడ్డు తిరుపతిలో బహిరంగములా వేలము జరుపబడును.

5. లలితా అండ్ పాన్ బ్రోకర్స్, పి.బి.యల్. నెం. 142 రు 63 బజారు వీధి తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 13.3.89 నుండి 26.3.90 తేదిల వరకు గల విడిపించని పద్దులు 24.3.92 తేది వుదయం 10 గంటల నుండి 63 బజారు వీధి తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

6. శ్రీరామ్ దేవ పాన్ బ్రోకర్స్, పి.బి.యల్. నెం. 9 రు 114 పెద్దకాపు వీధి తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 5.5.90 నుండి 9.2.91 తేదిల వరకు విడిపించని పద్దులు 25.3.92 వుదయం 10 గంటల నుండి 114 పెద్ద కాపు వీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

7. డి. పేమారామ్ చౌదరి పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం. 143 రు 20.5.585 ఎ కొర్లగుంట రోడ్డు తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 6.12.90 నుండి 18.3.91 తేదిల వరకు గల విడిపించని పద్దులు. 26.3.92 తేది వుదయం 10 గంటల నుండి 20.2.585 ఎ కొర్లగుంట రోడ్డు తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

8. డి. బుధారామ్ చౌదరి పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం. 180 రు 20.3.124 ఎ అక్కారామ్ పల్లిరోడు తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 8.12.90 నుండి 18.3.91 తేదిల వరకు గల విడిపించని పద్దులు 26.3.92 మధ్యాహ్నం 2 గంటల నుండి 20.3.126 బి. అక్కారామ్ పల్లి రోడ్డు, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

9. టి. అశోక్ కుమార్ పాన్ బ్రోకర్స్ పి.బి.యల్.నెం. 7 రు బజారువీధి నాయుడు పేట వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 18.7.86 నుండి 21.3.90 తేదిల వరకు విడిపించని పద్దులు 27.3.92 తేది వుదయం 10 గంటల నుండి పై అడ్రసు వారి అంగడిలో బజారువీధి నాయుడుపేటలో బహిరంగముగా వేలము జరుపబడును.

10. టి. రికబ్‌చంద్ పాన్‌బ్రోకరు పి.బి.యల్ నెం. 13 రు బజారువీధి నాయుడు పేట వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 8.8.88 నుండి 26.3.90 తేదిల వరకు గలవిడిపించని పద్దులు 27.3.92 మధ్యాహ్నం 2 గంటల నుండి బజారువీధి, నాయుడుపేటలో పై అడ్రసు గల వారి అంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

11. టి. కుషాల్ చంద్ పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం. 11 రు బజారువీధి నాయుడు పేట వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 16.11.87 నుండి 22.2.89 తేదిల వరకు గల విడిపించని పద్దులు. 28.3.92 తేది వుదయం 10 గంటల నుండి బజారువీధి నాయుడుపేటలో పై అడ్రసున గల వారి అంగడిలో బహిరంగముగా వేలము జరుపబడును.

12. భాగ్యలక్ష్మి అండ్ కో పాన్ బ్రోకర్స్ పి.బి.యల్. నెం. 59 రు 8.3.138 పార్లవీధి తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 8.8.88 నుండి 25.3.91 తేదిల వరకు విడిపించన పద్దులు 31.3.92 తేది వుదయం 10 గంటల నుండి 8.3.138 పార్లవీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

కె.వి. రామకృష్ణారావు
ప్రభుత్వం నియమించిన వేలముదారు
11/268, సంతపేట, నెల్లూరు.

విదేశీ పర్యటన శుభాకాంక్షలు



మన కోవూరు చక్కెర ఫ్యాక్టరీని రాష్ట్రంలోనే అత్యున్నత స్థితికి తెచ్చి చెరకు రైతుల అభ్యున్నతికి కారకులైన

శ్రీ సామంతు సుబ్బారెడ్డి గారు B.A (Hons)

ఛేర్మన్ – కోవూరు చక్కెరఫ్యాక్టరీ – నెల్లూర్డి.

ప్రపంచంలో చక్కెర ఫ్యాక్టరీలు, వాటి అభివృద్ధి, చెరకుపంట చెరకు రైతుల సాధక భాధకాలు చర్చించేందుకు బ్యాంకాక్‌లో జరుగుతున్న ప్రపంచ మహాసభలలో భారత దేశం తరపున మన రాష్ట్రపు ఏకైక ప్రతినిధిగా పాల్గొని, నేపాల్, మలేషియా దేశాలు పర్యటించేందుకు 5వ తేది బయలుదేరి వెళ్ళారు. వారి పర్యటన దిగ్విజయం గావాలని మా శుభాకాంక్షలు అందజేస్తున్నాము.

వారి పర్యటనానుభవాలు మన ఫ్యాక్టరీ పురోభివృద్ధికి దోహదం కావాలని ఆకాంక్షిస్తున్నాము.

మాదాల తిమ్మయ్య
పెళ్ళకూరు పెంచల నాయుడు
వేమారెడ్డి నిరంజన్ రెడ్డి
కొల్లి శ్రీధర్ రెడ్డి
గడ్డం శంకర రెడ్డి
జిలుమూడి రామిరెడ్డి
నీలపరెడ్డి గోపాలరెడ్డి
యంచిన మాల కొండా రెడ్డి

పూనూరు కృష్ణారెడ్డి
పోతిరెడ్డి రాధాకృష్ణారెడ్డి
ఏటూరు శివరామ కృష్ణారెడ్డి
అల్లూరు వెంకట రమణా రెడ్డి
పెరుమాళ్ళు శ్రీనివాసులు
దేశిరెడ్డి కోదండరామి రెడ్డి
కాటం రెడ్డి గోపాల రెడ్డి

డా. పి. ప్రకాశరావు
రొండ్ల వెంకయ్య
పచ్చిపాల ప్రభాకర రెడ్డి

డా. జి. కొండారెడ్డి
చిల్లకూరు సుధీర్ రెడ్డి
వాకాటి వెంకట రమణా రెడ్డి
దొడ్డ వెంకట రమణా రెడ్డి
లేబూరు వీరా రెడ్డి
అతిపల్లి కృష్ణమోహన్ రెడ్డి

చెన్నూరు సుందర రామి రెడ్డి

అన్నిరకాల మందులు, వెటర్నరీ, కాస్మోటిక్స్ సరసమైన ధరలకు లభించును విస్తృతంగా!

వివేకా మెడికల్స్

పాగోట సెంటర్, బ్రుంగోడు, నెల్లూరు
ఫోన్. 27691, రెసి. 24361

బహిరంగ ప్రకటన

నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలములో, రుస్తుంపాలెం గ్రామంలోని పట్టా నెం. 21, సర్వే నెంబరు 172 లోని A5.09 సెంట్లలో A2-11 సెంట్ల భూమిని మా కక్షిదారుడు సిద్దాని శివరామయ్య S/o. చంగయ్య పుచ్చలపల్లి అయమ్మ వద్ద రూ. 2500/- లకు 9-7-1957 తేదీ కొని, హక్కు స్వాధీనానుభవము పొంది యున్నారు. అందులో A1. 01 సెంట్ల భూమి మా కక్షిదారుని స్వాధీనాను భవములో ఉన్నదని తమ భూమిని కొందరు అక్రమముగా పరాధీనము చేయ బూని ప్రయత్నించు చున్నారు. అటువంటి పరాధీనములు చెల్ల నేరవు. ఆ విధముగా చేసిన వారిపై మా కక్షిదారుడు సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకొనబడును.

పత్తేఖాన్‌పేట, నెల్లూరు.
3.3.92 M. సాయి BCom BL., (M.S.S.L.N. Rao)
అడ్వకేటు

నెల్లూరు 3వ అ.ము. వారి కోర్టులో

EP 288 of 87 in
OS 225 of 82

శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానం, వూటుకూరు
రిప్రజెంటెడ్ బై మేనేజర్
vs - DHr వారి
(1) చిల్లకూరు సుధాణి
(2) చిల్లకూరు రాధాకృష్ణ రెడ్డి
(3) చిల్లకూరు శ్రీనివాసులు రెడ్డి

JDrs ప్రతివాదులు తే 23-3-92 ది పై కోర్టులో ఉ.10గం నుంచి సా.5గంటలలోగా ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని బహిరంగముగా వేలము వేయ బడును. పాడదలచిన వారు పాడుకొనవచ్చును.

ఆస్తి వివరము

నెల్లూరు రి.డి. తాలూకా ఇందుకూరుపేట సబ్ రి. పరిధిలోని ముదివర్తి పాళెం గ్రామంలో మాగాణి పొలం వివరం

లాలు నెం.	సర్వే నెం.	విస్తీర్ణం. ఎ. సెంట్లు	
1	16	30c	0-10
2	16	30-E1	0-04
3	140	30-H	0-41
4	178	43-A	0-66
5	16	43-P1	0-12
6	13	43-P2	0-34
7	16	43-G	0-68

కుల్లూరు 2.37 సెంట్లు హద్దులు: తూ. చిల్లకూరు పిచ్చిరెడ్డి మరియు కాటూరి రమణయ్యల భూమి
ద. ప. : పాడుదల కాలువ
ఉ: వాగూరు సుబ్బమ్మ భూమి
గమనిక: లాలు నెం. 3,4 భూమి అరుమానములు లోబడి యున్నవి. సరుకు య.2-35 సెంట్లు 2,3 Jdr లు స్వాధీనము యున్న లేటు చిల్లకూరు చంద్రశేఖర రెడ్డి అవిభక్త 173వ భాగము

D.H.R విలువ - Rs. 8,000/-
అమీనా విలువ -23.500/-

శె.విమల
DHR అడ్వకేటు

జమీన్‌రైతు
సంవత్సరం చందా రూ.75/-
ఆర్ధ సంవత్సరం చందా రూ. 40

ఇల్లు అమ్మబడును

నెల్లూరు మూలాపేట బ్రాహ్మణ వీధిలో శ్రీ మహాలక్ష్మమ్మ దేవాలయం ఎదురు 2 వ సందు లోనిది వీధిలో వాసి ఎదుట వున్న 20/154 ఇల్లు సుమారు 28 అంకణములు గల స్థలములో 4 1/2 అంకణముల పాత పెంకుటిల్లు. 5 అంకణముల సిమెంటు రేకుల ఇల్లు అమ్మబడును.

ఆర్.ప్రతాప్ సింగ్
స్టూడెంట్ కాల్ ఆఫీస్
APSEB నవాబు పేట, నెల్లూరు

నెల్లూరు జిల్లా గ్రామ స్వరాజ్య సంఘం
కందుకూరు

గొప్పతగ్గింపు 35%

ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా ఖాదీ వస్త్రములపై రూ 1 టికి 35% రిబేటు 3.3.92 నుండి 31.3.92 తేది వరకు ఇవ్వబడును.

పాలిస్టరు పై 25% శిల్కు పై 15% రిబేటు ఇవ్వబడును.

గమనిక: నెల్లూరు టవునులో గవర్నమెంటు వారి ఖాదీ భాండారు ఇది ఒక్కటేనని గమనించ ప్రార్థన.

ఇట్లు
మేనేజరు, ఖాదీభాండారు
కాపువీధి. (అలంకార్ లాడ్జి ఎదురుగా)
నెల్లూరు 1.

ప్రకటన

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని నేను వి. రాధాకృష్ణ తండ్రి లేట్ లక్ష్మయ్య తే.28-12-91 ది గల అమ్మకపు అగ్రిమెంటు ద్వారా శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు, తండ్రి గురవయ్య అనునతని (పవర్ ఆఫ్ అటార్నీ కలిగియున్నారు) ద్వారా కొనుగోలు చేసియున్నాను. పదరు వెంకటేశ్వర్లు ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినట్లుగా 26-2-92 తేది 'ఉదయం దినపత్రిక ద్వారా ప్రకటన చేసియున్నారు. కాన నేను పదరు ఆస్తిని కొనుగోలు చేయుచున్నాను. ఇందుపై ఏవిధమైన ఆక్షేపణలున్న వారం దినముల లోపుగా తెలుపుకొనవలసినది, లేని యెడల తదుపరి ఎటువంటి ఆక్షేపణలు చెల్లవు.

షెడ్యూలు

నెల్లూరు డిస్ట్రిక్ట్ యిలాకా నెల్లూరు సబ్ రిజిస్ట్రారులో చేరిన నెల్లూరు జెమ్స్‌గ్రౌన్ మునిసిపల్ వార్డు నె. 15 స్థలమునకు హద్దులు.
తూర్పు : రోడ్డు, ఉత్తరం : కామినేని రవి చలమయ్య స్థలం మోచర్ల ఉమామహేశ్వర రావు దక్షిణం : ది ప్లాంట్ ప్రొటక్షన్ ప్రాజెక్ట్స్ (ప్రై) లిమిటెడ్ స్థలమిత హద్దులో 21 అం.లా 9.36 చ.ఆ.స్థలం యిందుకు సంబంధించిన యావత్తు యిజిమెంటు హక్కులుతోటిని.

ఇట్లు
వి. రాధాకృష్ణ
16/1176, కస్తూరిదేవి నగర్
నెల్లూరు-1

శివారెడ్డి పద్యాలు

శివరాత్రి

మానవుడే రైవంబను
దానికి ఈ శివుయ ప్రబల తార్కాణము
నీ స్నానాల్ పానాల్
తామ వరములిరు ప్రక్క తాళము వెయరు

కన్నుపొరలు

ఏడుకొండలోణ్ణి ఎంతెంత ప్రార్థించ
పూల పత్రి బిట్టి పూజ చేశ
కంటి చూపురాల తంటాలు గరుతుంద
యేమి కారణమ్మొ ఎందువలన
దేవురన్న కవికి దేవాలయాలన్న
అరవరాచి భక్తి అదినుండి
మంచివారి కొర్కె మన్నీరు కష్టాల్ల
అదుకోరు దేవుళ్ళందరింతే!

ఒప్పు తప్పులుంటె వుండొచ్చు కాదన్న
అంతమాత్రమునకె అగ్రహించి
నాకు కంటిచూపు లేకుండ జేసావ
కవికి నాకు ఇన్న ఖైరు స్వామి!

వున్న కాస్త బోర్డి చెన్నపట్నం బోతె
హైదరాబాదు బోతె అసలు పోర్డి
వేసవేలు ఖర్చు మీదర చెప్పేరి
అప్పుసప్పుయిచ్చెయ్య లేతే!

సంధ్య -సతీష్

చందమామ వరుడు, సంధ్య చక్కని చుక్క
తగినవారు, జోరు తరచి చూచ
వింటువుంటే పెళ్ళి వింటుల్ని గురించి
వళ్ళు పులకరించె, వళ్ళుకురిసె!

పెండిండ్లు

(5 పేజి కొరవ)

అత్తకూరు శాసనసభ్యుడు, చిక్కని దక్కని నేర్పరితనంతో అందరికీ అనుకూలుడుగా వుండే కాంగ్రెస్ వాది, జనార్దన రెడ్డి ప్రభుత్వంలో స్టేట్ ప్లానింగ్ కార్పొరేషన్ అధ్యక్షుడుగా జిల్లాలో పెద్దపదవిని పొందిన మొదటి యోగజాతకుడు, ఆర్థిక పెత్తనంతో బాటు అమెరికాకు పోయి పరిపూర్ణ ఆరోగ్యంతో వచ్చిన అదృష్టశాలి డాక్టర్ బి. సుందర రామిరెడ్డి కుమారుడు ఇంజనీరింగ్ కాంట్రాక్టరు రాఘవేంద్రరెడ్డి; మద్రాసు శ్రీ వి. కొండారెడ్డి కుమార్తె కవిత కళ్యాణం 20 తేది నెల్లూరు టి.టి.డి. లో జరిగింది.

అహాతుల సంఖ్య ఇత్యధికమే అయినా డాక్టరు గారు ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరించి ఆనందాన్ని కూర్చారు.

* * *

సుందర రాజులు కంపెనీ ద్వారా విద్యుత్ మోటార్ల వ్యాపారంలో నెల్లూరు జిల్లా రైతాంగానికి సుపరి చితుడు, తమిళనాడులో తమరుడుగా, తెలుగుదేశంలో తెలుగు వాడుగా కలిసి పోగలిగిన చతురుడు, వ్యాపార విర మణా నంతరం వైరాగ్యపు జీవితానికి దిగినట్లు కనిపిస్తూ, పాతవారిని మరచి పోని మిత్రుడు శ్రీ పచ్చాదొరస్వామి నాయుడు కుమార్తె ఉష గారి బి.ఎస్.సి., చల్లపల్లి రాంనగర్ వాసి శ్రీ చంద్రశేఖర్ కుమారుడు విజయ బాబు బి.కాం., ఎం.బి.ఎ. వివాహం 22 తేది నెల్లూరు టి.టి.డిలో జరిగింది.

శ్రీ దొరస్వామి 'అదర వాంఛితులు' గా పది పేర్లు వేస్తే అందులో నలుగురు ప్రముఖులు ఆంధ్రదేశీయులు; ఆర్థురు తమిళ నాడీయులు, కాంగ్రెస్ నాయకులు, కమ్యూనిస్టు పెద్దలు అందరూ వున్నారు. దొరస్వామి ప్రత్యేకత అది!

* * *

కాంట్రాక్టరుగా నెల్లూరు నుండి పామన్యుగా బీదర్ వెళ్ళి, ఆర్థికంగా బలవంతుడై, అక్కడే ఇల్లుపాకిలితో ప్రస్తుతానికి స్థిరపడిన నిగర్వి, పాత రోజుల్లో సోపలస్టు భావాలు గల యువకుడు, విప్లవవీటి శ్రీ కె. చంద్రశేఖర రెడ్డి కుమార్తె శ్రీదేవి బి.కాం., బి.ఎల్., మద్రాస్ వాసి, బెన్నీ కంపెనీ ఇంజనీరు శ్రీ వి. ఆర్. గోవింద రెడ్డి కుమారుడు, భారత వైమానిక దళంలో పైలట్ ఆఫీసరుగా వున్న కంప్యూటర్ ఇంజనీరు భాస్కర్ రెడ్డి వివాహం 23 తేది నెల్లూరు టి.టి.డి.లో జరిగింది.

* * *

శ్రీ కాళహస్తి రామనాథం గారిని నెల్లూరులో తెలియని వారెవరు? ఆయన దౌహిత్రి కీ. శే. డాక్టర్ బి. కృష్ణస్వామి కుమార్తె అపర్ణ; నెల్లూరు శ్రీ ఉడాలి నరసింహం కుమారుడు, అసిస్టెంటు ఆర్కియాలజిస్టుగా భారత ప్రభుత్వ ఆర్కియాలజి సర్వేలో పనిచేస్తున్న ఎస్. నరసింహం ఎం.ఎస్.సి., బి.ఇడి., వివాహం ఫిబ్రవరి 5 తేది నెల్లూరు టి.టి.డి లో జరిగింది.

* * *

గతంతో టి.టి.డి. వ్యాయ సలహాదారుగా పనిజేసి, వ్యాయాశాళు తిరిగివచ్చి, ప్రస్తుతం బాపట్ల సబ్ జడ్జిగా వున్న ఆత్మకూరీయుడు శ్రీ ఎం. నరసింహుల నాయుడు కుమారుడు రాజశేఖరరావు ; సత్యవేడు డిపో మేనేజరుగా వున్న శ్రీ వి. శేషాద్రి నాయుడు కుమార్తె బిందు పరిణయం 5 తేది తిరుచానూరులో జరిగింది.

* * *

నెల్లూరు శ్రీ రామ ఆప్టికల్స్ యజమాని, మాట మర్యాద సౌమ్యత గల వ్యక్తి శ్రీ వెంగయ్యాడు హనుమంతరావు కుమారుడు వెంకట మల్లికార్జునరావు; ఒంగోలు స్వర్గీయ చెల్లర భవనా శంకరం కుమార్తె భవాని పెండ్లి 9 తేది ఒంగోలు లో జరిగింది.

* * *

ఉద్యోగధర్మాన్ని అంకిత భావంతో నిర్వర్తించే లో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగి శ్రీ పెనుబల్లి శ్రీధర్ కుమార్ కుమార్తె అపర్ణ అని గిరిజ బి.ఎ. కు; తడకలూరు - శ్రీ పెళ్ళూరు రాధాకృష్ణయ్య కుమారుడు ప్రసాద్ బి.ఎస్.సి., బి.ఇడి కి 13 తేది నెల్లూరు పప్పుల వీధిలో వివాహం జరిగింది.

అబ్బాయి ప్రసాదూ ! అమెను గూడా బి.ఇడి చెయించు; రెండు చక్రాలూ ఒడుదుడుకులు లేకుండా సమతలంగా సాగిపోతాయి!

* * *

విశాఖపట్టణంలో వుంటున్న నెల్లూరీయుడు శ్రీ వి. శేషారెడ్డి తనయ స్వరూప; బుచ్చి - కీ.శే. పి. రామచంద్రా రెడ్డి తనయుడు డాక్టర్ వెంకట శేషారెడ్డి పరిణయం 14 తేది నెల్లూరు టుపస్ హోటులో జరిగింది.

* * *

పత్ర సంపర్కశాఖ మాజీ డైరక్టరు, పొట్టి పరిశ్రమలో విశేష కృషి చేసి అనుభవం గడించిన నెల్లూరు వాసి శ్రీ పులిమి బాపారెడ్డి దౌహిత్రి ; తానిల్లారుగా, ఫస్ట్ క్లాస్ మెజిస్టేటుగా పని చేసి రిటైరైన శ్రీ గువ్వల వెంకట రెడ్డి మనమరాలు, అంబేద్కర్ వి. ఆర్. కాలికి ఫిట్‌కల్ డైరక్టరు శ్రీ గువ్వల దయాకర రెడ్డి కుమార్తె ప్రశాంతి లక్ష్మి బి.ఎస్.సి. శ్రీ గునుపాటి పరంధామ రెడ్డి కుమారుడు కృష్ణా రెడ్డి బి.ఇ. వివాహం 16 తేది నెల్లూరు లోని శ్రీ కస్తూరి బా కళ్యాణ్‌మంటపంలో జరిగింది.

సణుగుడు

4 పేజి కొరవ

భలే తమ్ముడే! దేశ జనాభాలో పన్నులు కట్టేవారి శాతం, దేశ ఖజానాకు చేరే పన్నుల మొత్తంలో అధిక భాగం వారిదే ! ఓట్ల బలం కలిగిన పెదవాడికి ఇన్‌కంటాక్స్ లేదు; దివిలు,ఫీట్‌ల వంటి వాటిపై ఎంత పన్ను పెరిగినా ఇబ్బంది లేదు; ఎరువుల పై సబ్సిడి తీసివేస్తే వచ్చే నష్టం లేదు ; పెట్రోలు ధర పాతిక రూపాయలు చేసినా బాధపడరు. పీటన్నింటి వల్లా కల్గి ద్రవ్యోల్బణం ప్రభావం పరోక్షంగా పేదవాడి జీవితాన్ని క్రుంగదీయడం ఖాయమేకాని, మధ్యతరగతి ప్రజలకు మాత్రం ప్రతి బడ్జెటూ ప్రత్యక్షంగా నరకం చవి చూపిస్తుంటుంది. వచ్చే జీతానికి, పెరిగే ఖర్చులకు మధ్య పొంతన లేకుండా చేసి, జీతం మీద, జీవిత మీద విరక్తి పుట్టిస్తుంది. ఉద్యోగులు లంచాలకు కక్కుర్తి పడడానికి ప్రధమ కారణం ఈ పరిస్థితే!

మన్‌మోహన్ సింగ్ గారు మంత్ర దండం ఝళిపించి రాత్రికి రాత్రి మధ్య తరగతి గొర్రె తోక జీవితాలను ఎలాస్టిక్ లాగా పాగదిసిశాడని నేను చెప్పడం లేదు కాని, స్వతంత్ర భారతంలో తొలిసారిగా మనబోటి జీతగాళ్లు ప్రబలలో వున్నారనే వాస్తవాన్ని గుర్తించనందుకు కోపార్డు చెప్పున్నాను. 'భారతరత్న' బిరుదుకు సిపార్సు చిటి వ్రాసి ఇస్తున్నాను.

జనవాణి

3 పేజి కొరవ

పిల్లలు, ఆస్పత్రి రోగులు ఇరుము కుంటున్నారు. ఈ కంత దగ్గర ట్రాఫిక్ విల్చిపోయి తరచు వాహన రభస అవుతున్నది. ఒక చిన్న రంధ్రం పూరించడానికి ముదనష్టపు మునిసిపాలిటి దగ్గర నిధులు లేవా? కమీషనర్ గారూ, ఏమిటండీ ఈ అన్యాయం!

— ఎస్.కె. ఆచార్యులు
నెల్లూరు

పంచాంగం

ముహూర్తములు

శేది 11 బుధవారము ఉదయం గంట 9.10 లకు ఉపనయన, వివాహ, గృహారంభ, వ్యాపార, గృహ ప్రవేశములకు మేషలగ్నము

మార్చి నెల తిథులు

ఫాల్గుణ శుద్ధ :
శే 7 శని తదిః రా.గ. 8.55 వ
శే 8 ఆది చతుర్థి రా.గ. 8.50 వ
శే 9 సోమ పంచమి రా.గ. 8.10 వ
శే 10 మంగళ షష్ఠి రా.గ. 7.10 వ
శే 11 బుధ సప్తమి సా.గ. 5.25 వ
శే 12 గురు అష్టమి సా.గ. 3.50 వ
శే 13 శుక్ర నవమి సా.గ. 2.10 వ

స్వయంపాకుల శ్రీనివాసులు

సబ్సిడీల రద్దు భయంలో చిత్రసీమ

చిత్ర నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే రాయితీలు, సబ్సిడీలు మార్చి నేలాళు నుంచి రద్దు చేయబడతాయని వినబడటంగా ప్రచారం జరుగుతున్నందువల్ల దీనిపై ఎవరూ సరియైన వివరణ ఇవ్వనందువల్ల కొత్త చిత్రాలు ప్రారంభించదలచిన నిర్మాతలు బరాబాటంలో పడ్తారు. పైగా "సబ్సిడీల మూలంగా వ్యక్తులు రొమరిపోతులుగా తయారౌతారు. దీన్నలో ప్రతి వస్తువుకూ సబ్సిడీ ఇవ్వడం వల్లనే ఆ దేశం స్వావలంబన సాధించలేక ఆర్థికంగా రెబ్బతిన్నది" అని ముఖ్యమంత్రి జనార్దన రెడ్డి ఫిబ్రవరి 27 న విజయవాడలో జరిగిన రాష్ట్ర ఎన్.జి.ఓ సంఘం 13 వ రాష్ట్ర మహాసభలను ప్రారంభిస్తున్నప్పుడు చెప్పడం వలువురు చలన చిత్ర ప్రముఖులకు మరింత అందోళన కలగజేసింది. దానికి తగ్గట్టు కేంద్ర ప్రభుత్వం

ప్రాణం తీసిన విరాభిమానం

సినిమా నటులు ఎక్కడో పోయిగా ఉండగా వారి అభిమానులు ఒకరి పై ఒకరు కత్తి కట్టడం ఎంత అవివేకం? బందరు పీబుల్ కళాశాల రజతోత్సవాల సందర్భంగా సినీ సంగీత విభావరి నిర్వాటు చేయబడింది. తమ అభిమాన హీరో పాటను ఓ గాయకుడు వినిపిస్తున్నప్పుడు ఆ హీరో అభిమానులు చప్పట్లు చరుస్తూ, కీరింతలు కొడుతున్నారు. కొనెరెడ్డి బాబు (20) అని విద్యార్థి తన అభిమాన హీరో బాలకృష్ణ సినిమా పాట వింటున్నప్పుడు తారా స్థాయిలో హర్షధ్వానాలు చేయగా, ఇంకో గాయకుడు, చిరంజీవి సినిమా పాట

కొరవ 11 పేజీలో

నరసారెడ్డి కొత్త చిత్రంలో విజయశాంతి !

విజయశాంతితో నెల్లూరీయని చిత్రం

"చిన్నగాంధర్ " అని సూపర్ హిట్ తమిళ చిత్రం అధారంగా ని.ఎల్. నరసారెడ్డి నిర్మించే శ్రీ దత్తసాయి ఫిలిమ్స్ చిత్రంలో వెంకటేష్ సరసన విజయశాంతి నాయిక. రచన, పరుచూరి బ్రదర్స్. సంగీతం. ఇళయరాజా. దర్శకత్వం. బి.గోపాల్. ఈ చిత్రంలో ఉర్దూకి కారదకు ఒక విశిష్టమైన పాత్ర ఉంది.

షామిలి నటనే కాదు మాటలూ ఘనమే !

బేబి షామిలికి తీరా నాలుగేళ్ళు నిండలేదు. రాష్ట్రపతి నుంచి "అంజలి" చిత్రానికి అవార్డు అందుకుంది. ఆదాయపు పన్ను అంటే ఆ చిన్నారికి తెలియక పోయినా, ఆమెకొచ్చే లక్షల పారితోషికంలో కొంత పన్నును వాళ్ళ నాన్న ఆమె పేరు మీదుగా చెల్లిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ చిత్రాలలో నటించాక ఇప్పుడు కొత్తగా ఒక హిందీ చిత్రంలోనూ బుక్ అయింది. ఆమె పేరుమీద అభిమాన సంఘాన్ని స్థాపిస్తామంటూ మన రాష్ట్రంలోని ఎన్నో ఊళ్ళ నుంచి ప్రతి రోజూ ఎన్నో ఉత్తరాలు వస్తున్నాయట. ఆ సంఘాలంటే ఏమిటో, వాటి వల్ల ప్రయోజనా లేమిటో తెలుసుకుని ఉహ అమ్మాయికి లేకపోయినా – ఆ పసిపిల్ల మాటలు మాత్రం కోటలు దాటుతుంటాయి.

ఎ.వి.యం. స్టూడియోలో కనిపించిన ఆ అమ్మాయిని "మీ అక్క షామిలి ఏం చేస్తోంది ?'' అని అడిగాను.

"దానికేం పోయిగా చదువుకుంటోంది," అందా పాప.

"నీకు అప్పుడప్పుడూ యాక్టింగ్ గురించి ఏమైనా నేర్పిస్తూంటూందా?" అని ప్రశ్నించాను.

"దాని మొహం - దానికి ఆక్టింగ్ ఏం వచ్చు ? అది ఆక్ట్ చేసిన కొన్ని సినిమాలను అప్పుడప్పుడూ వీడియోలో చూస్తూంటాను. చప్పగా ఉంటుంది దాని ఆక్టింగ్ అది నా దగ్గర నేర్చుకోవాలి" అంది

ఇప్పుడే ఇలా వాగుతుంటే – పెద్దయ్యాక ఈ అమ్మాయి ఇంకా ఎలా మాట్లాడుతుందో అనే విస్మయం ఎవరికైనా కల్గకమానదు. పిట్ట కొంచెం – కూత ఘనం !అన్న సామెతకు నజీవ నిదర్శనం షామిలి !

*

బిజెపి, కాంగ్రెస్ నాయకులు సినిమా నటులైపోయారు !

భామ చందర్ హీరోగా నెల్లూరీయుడు పి.ఎన్. రామచంద్రరావు దర్శకత్వం వహిస్తున్న "తెగింపు" చిత్రంలో హోంమంత్రిగా మాజీ మంత్రి శ్యామలరావు. మరో పాత్రలో కాంగ్రెస్ నాయకుడు ద్రోణంరాజు సత్యనారాయణతో పాటు బిజెపి నాయకుడు ఎ. నరేంద్ర "రాజకీయబలంతో, గూండాయిజంతో సమాజంలోని అమాయకులను, బలహీనులను కొందరు ఘరానా వ్యక్తులు దోచుకుంటున్నారు. సామాన్య ప్రజలకు అధికార పార్టీలు, పోలీసుయంత్రాంగం తగు రక్షణను ఇవ్వలేక పోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి పౌరుడూ తన కోసం తాను తెగించి ఆత్మరక్షణ చేసుకోవాలని సామాజిక సందేశం ఈ చిత్రంలో ఉంది గనుకనే నటిస్తున్నాను" అన్నారు శ్రీ నరేంద్ర. సునీత్ క్రియేషన్స్ పతాకంలో హెచ్.ఎం. రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంలో కన్నడ నటి త్రుతి నాయికగా పరిచయం గావింపబడుతోంది. ఇంకా శరత్‌బాబు, బ్రహ్మానందం, జగ్గయ్య, బాబు మోహన్, రావికొండలరావు, దేవదాస్ కనకాల, చలసాని కృష్ణారావు ఇతర పాత్రలు ధరిస్తున్నారు.

"గడసరి మొగుడు – ఘరానా పెళ్ళాం"

రేలంగి నరసింహారావు దర్శకత్వంలో ఆనం గోపాలకృష్ణారెడ్డి నిర్మించే "గడసరి మొగుడు – ఘరానా పెళ్ళాం" చిత్రంలో సురేష్, రోజా, దానరి, వాణిశ్రీ, కవిత, బ్రహ్మానందం, అరుణ పాత్రధారులు. మార్చిలో చిత్రీకరణ మొదలవుతుంది.

ముగ్గురు హీరోలతో "రైతు భారతం"

కాంగ్రెస్ నుంచి జనతా పార్టీకి వెళ్ళి, మళ్ళీ కాంగ్రెస్‌లో చేరిన రచయిత మహారథి, స్క్రిప్టుతో ఆయన పుత్తురు త్రిపురనేని చిట్టి దర్శకత్వం వహించే "రైతు భారతం" చిత్రంలో కృష్ణ, కృష్ణంరాజు, భానుచందర్ హీరోలు. ఈ ముగ్గురికీ ప్రస్తుతం ఆఫ్టే చిత్రాలు లేవు. వాణీ విశ్వనాథ్, సౌందర్య, కె. ఆర్. విజయ, నిర్మల, శ్రీలక్ష్మి, కోట శ్రీనివాసరావు, బ్రహ్మానందం, సూతన్ ప్రసాద్, బాబు మోహన్ ఇతర పాత్రధారులు ఎస్. రాజేశ్వరరావు తనయుడు ఎస్. వాసూరావు సంగీత దర్శకుడు.

"శ్రీదేవి నర్సింగ్ హోమ్"

"విధి నిర్వహణలో డాక్టరు నిజాయితీగా నిస్వార్థంగా ఉంటే, వైద్యశాలలన్నీ దేవాలయాలవుతాయి అనే ఇతివృత్తం" అన్నారు గెద్దాడ ఆనందదాబు. తయన దర్శకత్వం వహించే పై చిత్రంలో రాజకుమార్ సరసన ఓ కొత్తమ్మాయిని నాయికగా పరిచయం చేస్తారట. అల్లు రామలింగయ్య, గోకిన రామారావు, పక్కిరంగారావు, ప్రభృతులు ఇతర

అపరిపక్వ దర్శకత్వం ఉత్తమ అభిలాషను నీరస పరచింది !

రగులుతున్న భారతం

మన స్వతంత్రభారతం, దోపిడి వర్గపు దారుణ చర్యలతో, బలసిన కండల దుంరగాలతో, మారణహోమ జ్వాలలతో, కుటిలరాజకీయ రంపపు కోతలతో, అన్యాయం పై పోరాటాలతో, మంచి కోసం ఆరాటాలతో, మరెన్నో చేతలతో, అవినీతులతో ఆరని చిచిలా సెగల భగభగలతో రగులుతూవుంది. స్వతంత్ర భారతం రామ రాజ్య మవుతుందని ఆశించారు. కాని అది రగులుతున్నభారతమైందిఈ వైపరీత్యంలో చల్లా సుబ్రహ్మణ్యం 'రగులుతున్నభారతం' అ పేరున చిత్రం నిర్మించారు.

చిత్రం పేరు బాగుంది. కాని రగులుతున్న భారతానికి సంబంధించిన జటిల సమస్యలను దర్శకుడు అల్లాణి శ్రీధర్ నడిపిన తీరు బాగులేదు. స్వతంత్ర భారతం కోసం పోరాడిన మన జాతిపిత గాంధీ మహాత్ముని, ఆయన మార్గాన్ని ఆరధ్రంగా తీసుకొని కథ అల్లారు చల్లాసుబ్రహ్మణ్యం. ముగ్గురు గాంధేయవాదులను ముఖ్యపాత్రలుగా తీసుకొన్నారు. గాంధీ మహాత్ముని ప్రార్థనా గీతంలోని మొదటి చరణంలోని రఘుపతి, రాఘవ, రాజారాం అనే మూడు పదాలను తీసుకొని ఒక పాత్రకు రఘుపతి అని (అక్కినేని నాగేశ్వరరావు) రెండవ పాత్రకు రాఘవ అని (గొల్లపూడి మారుతీరావు) మూడవ పాత్రకు రాజారాం అని (కోట శంకరరావు) పేరు పెట్టారు. ఈ ముగ్గురూ స్వాతంత్ర్య సమరయోధులు. స్వతంత్ర పోరాటంలో అండమాన్ జైలు

చిత్రసమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

పాలవుతారు. మన దేశానికి స్వాతంత్ర్యం రాబోయే ముందు ఈ ముగ్గురు యోధులు జైలు నుంచి విడుదలవుతారు. ఆ తర్వాత స్వతంత్రం వస్తుంది. పలులై అయిదు సంవత్సరాలు గడిచిపోతాయి. అయినా వారిలో దేశభక్తి పోలేదు. గాంధీ మార్గం మరలేదు. ఒక ప్రమాదంలో రఘుపతి "కోమా" లోకి వెళ్తాడు. రాఘవ రాజకీయాల్లోకి దిగి ముఖ్యమంత్రి అవుతాడు. రాజారాం శీవ్రవాదిగా మారుతాడు. ముఖ్యమైన ఈ

కొరవ 11 పేజీలో

మాగాణీ భూమి విక్రయం

నెల్లూరు జిల్లా తోటపల్లి గూడూరు నందు మంచి నీటి వసతి, ఫిల్టర్ పాయింట్ గల ఒకే ప్లాట్‌గా నున్న ౧౫ ఎకరాల పొలం వెంటనే అమ్మబడును. వివరాలకు

K. Sudhakar,
85/9 Mayuri Apartments, Mogappiar, Madras – 600 020.
Phone: 65 52 02

నెల్లూరు సబార్డినేటు జడ్జి వారి కోర్టులో

E.P. No. 20/87 -- O.S. No. 32/83

Between:

చితరాల శ్రీమన్నారాయణ మూర్తి – డిక్రీహోల్డరు

and

చింతంరెడ్డి దశరధరామిరెడ్డి – జడ్జిమెంటు డెటరు

ఈ వంబరున యీ క్రింది వివరించిన షెయ్యాలు దాఖలా స్థిరాస్తిని జడ్జిమెంటు డెటరు తాలూకు స్థిరాస్తిని పై కోర్టువారు 25.3.92 తేది పగలు 10.30 గంటలకు బహిరంగముగా వేలము వేయుదురు. పాటదారులు సరసు వేలములో పాల్గొని పాడుకొనవచ్చును.

Item No. I : నెల్లూరు ఠి.డి. నెల్లూరు సబ్ ఠి.డి. తాలూకు నెల్లూరు కనుపూరు బిట్ - I పట్టా నెం. 589 సర్వే నెం. 862 లో విస్తీర్ణం 3.65 సెంట్లు మెట్టభూమికి హద్దులు:

తూర్పు: వీరాస్వామి భూమి; దక్షిణం: పోరంబోకు భూమి (బంజరు భూమి); పడమర : ఫారెస్టు రిజర్వాయరు భూమి; ఉత్తరం: షేక్ గఫార్ సాహెబు భూమి; యీ హద్దులలో జడ్తిమెంటు డెటరు తాలూకు 3.65 సెంట్లు మెట్ట భూమి పూర్తి విస్తీర్ణం.

ఠిక్రి హోల్డరు వ్యాల్యు రూ. 7000/–, అమీనా వ్యాల్యు రూ. 3650/–

Item No. II : నెల్లూరు ఠి.డి. నెల్లూరు సబ్ ఠి.డి. తాలూకు నెల్లూరు చవట పాళెం కనుపూరు బిట్ - II గ్రామములో పట్టా నం. 170 సర్వే నెం. 527 లో పూర్తి విస్తీర్ణం 3.70 సెంట్లలో 2.72 మాగాణి భూమికి హద్దులు :తూర్పు: కలుజు వాగు; దక్షిణం: వలిపి మునుస్వామి భూమి; పడమర: కొమ్మి శేషయ్య భూమి; ఉత్తరం: డొంక కొంత వర్కు మరియు ఎంతల రెడ్డి దశరధరామిరెడ్డి భూమి యీ హద్దులలో జడ్తిమెంటు డెటరు తాలూకు 2.72 సెంట్లు మాగాణి భూమి.

ఠిక్రి హోల్డరు వ్యాల్యు రూ. 15,000/– అమీనా వాల్యు రు. 27,200.00.

పరా: పై 2 వ అయిటమునకు వున్న రిజిష్టరు ఆరుమానములు వివరములు.

వ. నెం.	తేది	మొత్తం	వివరము
1.	11.5.78	3840.00	నెల్లూరు కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ డెవెలప్‌మెంట్ వారికి ఆరుమానం
2.	21.2.78	1252.90	"
3.	21.2.79	1000.00	"
4.	31.12.80	4500.00	కాపా వెణుగోపాలయ్య పేరిటికి ఆరుమానం.

పైడాయశ్వంతనాథ్, డిక్రీహోల్డరు అర్వకేటు. వంతపెట. నెల్లూరు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు టౌన్, శిఖరంవారి వీధి, పోస్టాఫీసు దగ్గర సెంటర్లో డోర్ నెం. 18/2387 గల ఖంకీ జాల పెంకుటిల్లు అమ్మబడును. వివరాలకు సంప్రదించండి.

శిఖరం వెంకట సుబ్బయ్య
ప్రొ: సురేష్ ట్రేడర్స్
18/235 శిఖరం వారి వీధి, నెల్లూరు.

వేలం ప్రకటన

బాపట్ల డి. ము. కోర్టులో

SC 52/9 OS 015/91

చిన్న బాజర్ — డిక్రీహోల్డరు

డిక్రీహోల్డరు తరపు J.D తాలూకు స్థిరాస్తి జప్తు కాబడి వేలం కావలసిన స్థిరాస్తి వివరం–

గుంటూరు డి. నర్సారావుపేట ఆర్.డి. బాపట్ల సబ్ డి. పేరు శివారు పేరు పాడుగ్రామం 2 వ వార్డులోని యిల్లు స్థలంకు హద్దులు–

తూర్పు: యారం నాగేంద్రం యిల్లు స్థలం (దక్షిణం) – కాగిత అబ్రహాం యిల్లు స్థలం (పడమర) తోగిబురకాయలు యిల్లు స్థలం (ఉత్తరం) పంచాయితీ రోడ్డు. యీ హద్దులకు మధ్య షుమారు 0.5 (అయిదు సెంట్లు) స్థలం యిందులో 6–రెండు దూలముల పూరి యిల్లు సెప్టిక్ లెట్రిన్ ఒకటి సహా

డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 500/-
అమీనాకిమ్మత్తు రూ. 2500/-
వేలం వాయిదా : 6.4.1992

వెలగపూడి సుందరకేశవ దత్తు
డిక్రీ హోల్డరు తరపు అడ్వకేటు, బాపట్ల

విజయవాడ సబ్ కోర్టులో

(A1) O.S. 503/85 EP 188/91

Between:
State Bank of India,
Jaggaiahpet - DHR
and
Kommineni Prakasa Rao
S/o. వీరయ్య
రామచంద్రాపురం
Jaggaiahpet D.M. - JDR

పై నెంబరు JDR తాలూకు యీ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి ది. 26.3.92 వ తేది ఉదయం 10 గంటలగాయితు పై కోర్టు వారి యెదుట వేలం వేయబడును. కనుక కావలసిన వారు పాడు కొనవచ్చునని. యిందు మూలముగా తెలియజేయడమయినది.

షెడ్యూలు

కృష్ణా జిల్లా Jaggaiapet సబ్ రి. వారి యిలాకా యిందుగుపల్లి గ్రామంలోని యీ నెంబరు డిక్రీ దాకే క్రింద వేలం కావలసిన స్థిరాస్తి వివరం.

1. Rs. No. 82/1A ఉ 9.32 సెంట్లలో యు 7.50 సెంట్లు హె. 3.07 భూమికి హద్దులు.

తూర్పు: డొంక; దక్షిణం: కొమ్మినేని రామయ్య; పడమర: నర్రా అప్పారావు గారి భూమి; ఉత్తరం: డొంక;

DHR Value Rs. 10000/-

2. Rs. No. 88/1 దులో యు. 1.92 సెంట్లు (Hek 0.77) భూమికి హద్దులు

తూర్పు: full extent; దక్షిణం: full extent; పడమర: full extent; ఉత్తరం : full extent.

DHR Value Rs. 10000/-

3. R.S. No. 71 దులో యు 5.40 సెంట్లలో యు 2.08 సెంట్లు (హె. 0.826) భూమికి హద్దులు.

తూర్పు: కర్తి వెంకయ్య భూమి; దక్షిణం: చింతల నారాయణ భూమి; పడమర: చింతల కృష్ణమూర్తి భూమి; ఉత్తరం : డొంక

DHR Value Rs. 10000/-
C.N. Janardhana Rao
Advocate for DHR

పినాకినీ తీరం

ముఖంగా జరిగిన వాగ్వివాదతో మూలంగా లోకానికి వెల్లడైంది. దానిని తప్పు దణ్ణంతో సరి అన్నట్లు పీరద్దరూ అధినాయకుణ్ణి కలుసుకోవడం, ఆయన వీరికి క్షమాభిక్ష ప్రసాదించడం అంతా సుఖాంతం కావడం ఒక ప్రహసనంగా జరిగిపోయింది. అసలు మూల విరాట్టే పి.ఎ.కి పోటి పెట్టకూడదని నిర్ణయం తీసుకుంటే, ఇతరులను ఆపోహపడడం అనాలోచితం కాదా?

రాష్ట్ర స్థాయిలో అద్వైతే జిల్లా స్థాయిలో నెల్లూరు తె.దే. నాయకులు రెండు ముఠాలుగా చీలి కుమ్ము కుంటున్నారు; తాడో పేడో తేల్చుకునే ఆవేశంలో వున్నారు; 6 తేది జిల్లా సమావేశ మట. అందులో ఏమో జరగబోదు – వేడివేడిగా మాట్లాడుకుంటారు, ఎవరి దారిన వారు పోతారు. ఆ ముఠాలు, అట్లనే కొనసాగబోతాయి. రాజకీయ పరిజ్ఞానమున్న సామాన్యుడికి కూడా అందే వూహ ఇది !

ఇంతకూ ముఠానాయకులు ఎవరు? స్పర్ధలకు కారణమేమి? పార్టీలో ఎవరి బలం ఎంత మాత్రం ? ఒకటి రెండు మాసాల్లో రద్దయ్యే జి.ప్ర.ప. ఛైర్మెన్, కొందరు మండలాధ్యక్షులు తప్ప అసలు తెలుగుదేశం బలం ప్రస్తుతం ఎంత మాత్రం? పన్నెండేళ్ళనాడు పుడితే ఈనాటికి ఎన్టీఆర్ గ్లామర్ తప్ప, రాజకీయ పార్టీగా తెలుగుదేశం ప్రజల్లో కొద్దిపాటిగానైనా వ్రేళ్ళూనిందా? అధికారం లేనప్పుడు దాని పరిస్థితి ఏమిటి ? ఇవన్నీ ఆ పార్టీలోని నాయకుల నుండి సేవకుల వరకు కలుగవలసిన సందేహాలు; ఎదురయ్యే ప్రశ్నలు!

నా వూహ నిజమైతే జిల్లా కన్వీనరు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి శ్రీ ధనెంకుల నరసింహం ముఠా నాయకులుగా వుండాలి. ఈ రెండు వర్గాల బలాబలాలేమిటి? పార్టీ కార్యకర్తలలో ఎవరెవరి వెనుక ఎందరెందరున్నారు? ఈ వర్గాల స్వరూప స్వభావాలేమిటి? వీటిని లోతుగా పరిశీలిస్తే ఈ గ్రూపులు ఏకమై కలిసి పనిజేయగలవనుకోలేము. ధనెంకుల వెనుక వుండే ముఖ్యులు నరసింహంగారొక్కరే; ఎన్.సి. వెనుక ధనెంకుల మినహా తక్కిన అందరూ వున్నారు. ధనెంకుల బలమంతా నేరుగా ఎన్టీఆర్ వద్దకు పోయే స్వతంత్రము, ఏదైనా చెవిలో వూదే సాన్నిహిత్యావులే! ఇదీ వాస్తవ పరిస్థితి. దీన్ని బట్టి వర్గవిభేద స్వభావాన్ని ఎవరైనా సులభంగా అవగాహన చేసుకోవచ్చు.

ధనెంకుల నరసింహం ఒకప్పుడు మంచి కార్యకర్త; ప్రాణాలిచ్చే అనుచరగుణం గలిగిన నాయకుడు; నిర్దుష్టమైన అభిప్రాయాలు, నిజాయితీ గలిగిన నడక వుండినవాడు. తన వూరు రామాపురమైతే దానికి గాంధీని చేర్చి రామగాంధీపురం అని నామకరణం చేసుకున్నాడు. తన కుమారునికి గాంధీ అని పేరు పెట్టుకున్నాడు. ఖద్దరు తప్ప మరొక గుడ్డ వేసుకోడు. కాలి నడకన తప్ప రిక్షా కూడా ఎక్కడు. అంతటి నిరాడంబరుడు, నియమబద్ధుడు నరసింహం. ఆ ధనెంకులను ఎరిగి, ఈ నరసింహాన్ని చూస్తుంటే హా లక్ష్మణా అంటూ దిగ్భ్రమ చెందవలసి వస్తున్నది. గణనీయమైన బలంగలిగిన జిల్లా రాజకీయ నాయకులలో ఒకడుగా పరిగణింపబడుతుండిన నరసింహం ఈనాడు ఏకాకి అయినాడంటే – అన్ని విధాల సంకుచిత స్వభావి కావడమే

2 పేజి కొరవ

కారణం. అటువంటి ధనెంకుల పార్టీకి ఎంత మాత్రం వుపయోగపడగలుగుతారు ?

చీ అని గెంట బడి, తాను ఛీ అని తిట్టిన ఎన్.సి. కన్వీనరైతే ఆ 'బోడి పార్టీ'కి ఎంత ప్రతిష్టగా వుంటుంది ? ఎంత బలం చేకూరుతుంది ? నోరుంది, ఎటు తిరగమంటే అటు తిరిగే నాలుకుంది, పాత వాసన వుంది. సంఘ బలం వుంది. అన్నిటికీ మించి అన్నదమ్ముని లాలూచీ, అండా వుంది. ధనెంకుల – ఎన్.సి. ఇద్దరూ ఇద్దరే కాని ప్రస్తుతం జిల్లా పరిధిలో ఎన్.సి కే పార్టీలో పట్టు వుండవచ్చు.

తెలుగుదేశం ఒక రాజకీయ పార్టీ కాదు; సిద్ధాంతాలు, విశ్వాసాలు వున్న పార్టీ కాదు ; చరిత్ర వున్న పార్టీ కాదు. కాంగ్రెస్‌లో అవకాశం లేని వారు, పైకి వచ్చే ఆశ లేని వారు, అలిగిన వారు, అవాథంగం పొందిన వారు, పదవులకు ఛాన్స్ వుంటుందనుకొన్న కొత్త వారు, సినిమా గ్లామర్ గలిగిన నాయకుని చుట్టూ మూగిన, ఒక వ్యక్తికి సంబంధించిన పార్టీ అది. మొట్టమొదటి ఎన్నికలలోనే కాంగ్రెస్ టికెట్ నిరాకరింపబడిన వారినే అభ్యర్థులుగా తీసుకొని, అవకాశవాదుల పార్టీగా అనాడే ముద్ర పడిన పార్టీ అది. కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్‌ను మళ్ళీ భ్రష్టు పట్టిస్తే తప్ప, తిరుగా అధికారానికి వచ్చే అవకాశం లేని పార్టీ అది. నాయకుని హదలు సడలిన పార్టీ అది.

రాష్ట్ర పార్టీ స్థితి ఇది; జిల్లా పార్టీ పరిస్థితి అదీ!

ఎన్‌వి

ప్రత్యక్షంగా రాయితీలు

(2 పేజి కొరవ)

లెక్కవక్కలు చూపి, పన్ను కట్టినా అభ్యంతర పెట్టరు. రూ. 1400ల పన్ను కట్టే వ్యాపారస్తులు ఆదాయపు పన్ను శాఖవారిని చూసి భయపడవలసిన అవసరమే లేదు. డిక్లరేషన్ నిజాయితీగా ఇస్తే, ఎవరూ ఎటువంటి చర్యలూ తీసుకోవడానికి లేదు.

భాగస్వాములకు ఎంతో సహాయం

పార్టనర్‌షిప్ కంపెనీలు ఆదాయాన్ని మదింపు చేసి, దానిపై పన్ను విధించి ; ఆ తర్వాత దాన్ని భాగస్వాములకు పంచి, మళ్లీ వారిపై పన్ను వేయడం పాత పద్ధతి. ఆర్థికమంత్రి ఈ పద్ధతిని రద్దు చేశారు. కొత్త పద్ధతిలో కేవలం సంస్థపై వచ్చే ఆదాయంపై 40 శాతం పన్ను కట్టాలి. భాగస్వాములు పన్ను కట్టనవసరం లేదు. అయితే ఈ విధానంలో చిన్న చిన్న భాగస్వామ్య సంస్థలూ, ఇదివరకు పన్ను పరిధిలోకి రాక పోయినప్పటికీ,40 శాతం పన్ను కట్టవలసి వుంటుంది. ఇదివరకు సైతం ఒకసారి ఇదే పద్ధతి ప్రవేశపెట్టారు;

అయితే అమలులో ఇబ్బందులెదురై రద్దుచేశారు. ఇప్పుడైనా 40శాతం అని ఒకే ఒక స్లాబ్ కాకుండా 20శాతం, 40శాతంగా రెండు స్లాబ్‌లు నిర్ణయించివుంటే బాగుండేది.

మైనర్ల ఆదాయం

మైనర్లకు వచ్చే ఆదాయం వారి తల్లి లేదా తండ్రులలో ఎవరికి ఎక్కువ ఆదాయంవుంటే వారికి కలపడం జరుగుతుంది. మైనర్లు స్వయంగా పనిచేసి లేదా వారి తెలివి తేటలతో సంపాదించే ఆదాయం మాత్రం వారి తల్లి తండ్రులకు కలపడం జరగదు. అయితే మైనర్ల ఆదాయం తల్లిదండ్రుల లెక్కల్లో కలపడం సమంజసం కాదనిపిస్తున్నది. పిత్రార్జితం ద్వారా మైనర్లకు వచ్చిన ఆస్తిని, తల్లి దండ్రులతో సంబంధం లేకుండా ఇతరుల నుంచి చేకూరిన ఆస్తిని, ఆదాయాన్ని తల్లిదండ్రులకు కలిపినందువల్ల మైనర్ బెనిఫిట్‌కు, మైనర్ ఆస్తిని పెంపొందించుటకు అవరోధం ఏర్పడుతుంది. ఇక్కడ ఒక చిన్న రాయితీ ఇవ్వడం జరిగింది. మైనర్ ఆదాయం 1500 రూపాయలపైన కలిస్తే, పేరంట్ ఇన్‌కంటాక్స్‌లో అంతే మొత్తం మినహాయింపు ఇవ్వడం జరుగుతుంది.

క్యాపిటల్ గైన్స్ టాక్స్

క్యాపిటల్ గైన్స్ ట్యాక్స్‌ను క్రమబద్ధం చేశారు. ఈ పన్నులో ఏ రాయితీలూ వుండవు. వ్యక్తులకు, హెచ్.యు.ఎఫ్‌లకు 20శాతం ఇతరులకు 20శాతం పన్ను విధిస్తారు. దీనివల్ల ఆర్థిక సంస్థలలో ఆదా చేయడం పూర్తిగా పడిపోతుంది. అయితే 52ఇ సెక్షన్ పూర్తిగా తీసివేయకుండా వుంటే బాగుండేది.

ఉద్యోగులు – ఆదాయపు పన్ను

వచ్చే ఆదాయాన్ని ఆదా చేయకుండా, అప్పు తీసుకొని ఇల్లు కట్టకుండా వున్నవారికి ఈ బడ్జెట్ ప్రతిపాదనలు చాలా ఉపయోగకరంగా వున్నాయి. 80ఎల్ సెక్షన్ తీసివేయడం ద్వారా ఇంతకుముందు ఆదా చేసి వడ్డీ సంపాదించుకొనే వారికి ఇకపైన ఎటువంటి రాయితీలూ వుండవు. – ఇంతకుముందు హౌసింగ్ లోన్ తీసుకొని ఇల్లు కట్టిన వారికి హౌసింగ్ లోన్‌పై పడే వడ్డీ వల్ల వచ్చే నష్టాన్ని ఇతర ఆదాయాలకు పరిహారంగా చేసి, ఆదాయం తగ్గించే విధానం తీసివేశారు. హౌసింగ్ లోన్ పై వడ్డీ 12శాతం కంటె తగ్గితే తేడా వడ్డీని అలవెన్సు క్రింద ఆదాయంలో కలిపి పన్ను విధిస్తారు. అయితే ఇది ఇదివరకు ఒకసారి చేసి చూసిన ప్రయోగం. ఈ మార్పు చేయకుండా వుంటె బాగుండేది.

బ్యాంకు డిపాజిట్లపై పన్ను రద్దు

బ్యాంకు టరమ్ డిపాజిట్ల మీద, కమీషన్ల పైనవిధించిన ఇన్‌కంటాక్స్‌ను తీసివేశారు. దీని వల్ల బ్యాంకులకు పోయిన ఊపిరి తిరిగి వస్తుంది. స్వాగతించదగిన మార్పు ఇది.

సింహపురి

(4 పేజి కొరవ)

చేసి పురస్కారాన్ని అందుకున్నారు. శ్రీ ఆర్ పెంచలసింగ్, శ్రీ కెపి నారాయణ రావు, శ్రీ కాటూరి వెంకట సుబ్బరావు తదితరులు మాట్లాడారు. వృద్ధ నటులు శ్రీ చిపురుల సత్యనారాయణ మూర్తి, శ్రీ అన్నదేవుల గోపాలకృష్ణారెడ్డిలను సత్కరించారు. స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు శ్రీ పట్నం జగన్నాథం, కోశాధికారి శ్రీ అర్కాటు కన్నప్పాచార్యులు సభాధ్యక్షుడు శ్రీ డి. రమణయ్యను శాలువాలతో సన్మానించారు. కళాసుధ కార్యదర్శి శ్రీ వైద్యుల శ్రీనివాస రావు స్వాగత వందనాలు చెప్పారు.

అంబేద్కర్ విగ్రహాలు పెట్టే వారికి నిధులు

మునిసిపాలిటీలు, పంచాయితీల పరిధిలో అంబేద్కర్ విగ్రహాలు ప్రతిష్ఠించాలనుకొనేవారికి రాష్ట్ర ప్రభుత్వం 50వేల రూపాయల నిధిని ఇస్తున్నది. విగ్రహ స్థాపనపై ఆసక్తివున్న వారెవరైనా 50శాతం మ్యాచింగ్ నిధి బ్యాంకులో డిపాజిట్ చేసి, స్థలం ఎంపిక, అనుమతి వంటి పనులు పూర్తి చేసుకొని సోషల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టరును కలువవచ్చు.

సర్వోదయా కాన్వెంట్ 14వ వార్షికోత్సవం

ఒమ్మిన సుబ్రహ్మణ్యం గారి సర్వోదయా కాన్వెంట్ 14 వార్షికోత్సవం 15తేది జరిగింది. ఎమ్మెల్యే కుమారి పద్మశ్రీ ముఖ్య అతిథి. శ్రీమతి వి. రామరత్నం, శ్రీ సి.సి సుబ్బరాయుడు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. బలరామిరెడ్డి తదితరులు మాట్లాడారు. శ్రీ అర్రా కృష్ణమూర్తి ప్రార్థన, శ్రీమతి వి. లక్ష్మీసురేష్ బహుమతి ప్రదానం. హెడ్‌మిస్ట్రెస్ కుమారి వి. మాధవీలత వందనాలు చెప్పారు.

సవరణ

28.2.92 జమీన్‌రైతు 8 పేజీలో ఇల్లు అమ్మబడును ప్రకటనలో పొరపాటుగా బాలాజీ ప్రింటర్స్ కలెక్టర్ ఆఫీసు ఎదురుగా అని అచ్చయినది. ఆర్ ప్రతాప్ సింగ్ ఫ్యూటీకార్ ఆఫీస్, నవాబు పేట, నెల్లూరు అని సవరించుకోమనవి.

మేనేజరు - నెల్లూరు

ఒనిడా నలుపు తెలుపుల
టి.వి. మాయాజాలం.
దాని నుండి మీ దృష్టి
మళ్ళించగలరా చూద్దాం!



H-141
V-141

ఒనిడా
Authorised Dealers: Sales & Service
SRIDEVI AGENCIES
Trunk Road, Nellore-1. Phone: 25994.

నిమ్మ నర్సరీలు

(4 పేజీ కొరవ)

ఇక్కడ ఇంకొక విషయం ఏమిటంటే చాలా సంవత్సరాల క్రింద మా పైనిమ్మ వృక్షములు గూడూరు దగ్గర వడకపల్లిలో ప్రారంభించి అవి పైనిమ్మ లిమిటెడ్ కంపెనీని స్థాపించారు. ఈ ఫ్యాక్టరీలో నిమ్మతోలు నుండి నిమ్మనూనె తీస్తారు. తోలు కింద ఉండే తెల్లని పొర నుండి పెక్టిను అనే పదార్థం తీస్తారు. ఇంకా నిమ్మ ఉప్పు తయారీకి ఉపయోగపడే కార్బొయిం సిట్రేటును కూడా తయారు చేయవచ్చు. నిమ్మనూనె ధర అధికం. అలాగే పెక్టిన్‌కు జామ్, జెల్లీల తయారీలో విరివిగా వినియోగిస్తారు. అందుకని దీనికి కూడా గిరాకి ఉంది. కాకుంటే పరిశ్రమ కాబట్టి, ఉత్పత్తి అయ్యే పదార్థాలను అమ్ముకోగలగాలి.

అప్పుడే యజమానులకు లాభం. యాజమాన్యానికి వచ్చే లాభ నష్టాల సంగతి ఆటుంచి అది రైతులకు ఏ విధంగానూ ఉపయోగపడదం లేదు. గ్రేడింగులో దొరికే పనికి రాని కాయలను ఈ ఫ్యాక్టరీ వాళ్ళు కొనుగోలు చేస్తున్నారు. వాణ్యతగల కాయలకు, వాణ్యత లేని కాయలకు మధ్య పెక్టిను, నిమ్మనూని ఉత్పాదనలో ఆట్టే తేడాలేదు. కాని కాయల ధరలో వ్యత్యాసం చాలా ఎక్కువ. సహజంగానే ఫ్యాక్టరీలో తక్కువ ధరియల్ చవకగా దొరికే కాయలనే వాడుతున్నారు.

ఫ్యాక్టరీలో కాయలను ముక్కలుగా కోయకుండా మిషను ద్వారా చిదుపుతారు కాబట్టి విత్తనాలు ఏ మాత్రం దెబ్బ తినకుండా ఉంటాయి. ఫ్యాక్టరీకి ఈ విత్తనాలు పనికిరావు. వాడకోమా వ్యర్థ పదార్థం. వచ్చిన వరకే లాభం. ఈ విత్తనాలను నర్సరీవాళ్ళు చవకగా కొనుక్కొని పోతున్నారు. కిలోకి 12000 నుంచి 14000 నిమ్మ విత్తనాలు వస్తాయి. వాటిని నారుపోసి, పెంచిన తరువాత ఎంత లేదన్నా 50 శాతం మొక్కలను నికరంగా అమ్మవచ్చు. అంటే 6 వేల నుంచి 7 వేల నిమ్మమొక్కలు నారుపోసిన సంవత్సరానికి అమ్మకానికి రెడీ! మొక్క ధరీయం 3 నుంచి 3-50 వరకు ఉంది. అంటే 15 వేలు రూపాయలు నర్సరీవాళ్ళకు లాభం. నారు పెంపకం మీద రెండు వేలు ఖర్చుపెట్టినా, 13 వేలు నికరంగా మిగులుతాయి.

తమకు పనికి రాని విత్తనాలను ఏవ కాడికి అమ్మేసి ఫ్యాక్టరీ వాళ్ళు లాభపడుతున్నారు. అవి పెంచి అమ్మిన నర్సరీ వాళ్ళు ఇంకా బాగుపడుతారు.

కాని ఆ నిమ్మ మొక్కలు కొనుక్కొని, లారీల్లో, బస్సుల్లో వేసుకొని అష్టకష్టాలు పడి తోటలు పెంచుకున్న రైతుల పంగతేమిటి?

ఉద్యాన వన శాస్త్ర విశ్వవిద్యాలయం, వాణ్యత కలిగిన చెట్ల నుంచి సేకరించిన విత్తనపు మొలకలనే వారండి అంటారు. వాణ్యత అంటే తోలు పల్లగా వుండి, దిగుబడి అధికంగా ఇచ్చే చెట్లనే ఎన్నుకోవాలి. అయితే, ఈ నర్సరీలో పెంచే మొక్కల అమ్మ, అబ్బ ఎవరో తెలీదు. ఎటువంటి చెట్లనుంచి సేకరించి న కాయల విత్తనమో అంతకన్నా తెలియదు. అసలు సంగతి ఇవి కాపు కొచ్చిన తరువాతే బయట పడేది. అప్పుడు నాచెట్లు కాయడం లేదు. నేను అంత ఖర్చు పెట్టాను. ఇంత ఖర్చు పెట్టాను అంటే ఉపయోగం ఏమిటి? దీనికి సిరుగుడు ఒకటే. ఫ్యాక్టరీ వాళ్ళు రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని నిమ్మవిత్తనాలను నర్సరీవాళ్ళకు అమ్మారు. ఏ మామిడో, సపోటానో అదే అంట్లువారతాము కనుక నారు మొక్కల వాణ్యత గురించి అంతగా పట్టించుకోవని లేదు. మరి నిమ్మ అలా కాదే ! నారు మొక్కలనే తోటలో నాటేందుకు వారుతారు. అందుకని నిమ్మరైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ఫ్యాక్టరీ నుంచి ఒక్క నిమ్మ విత్తనం కూడా అమ్మరాదు.

కాదంటే ఇప్పుడు సామాన్యులకు కూడా అందుబాటులో వ్రతి జిల్లాలో వినియోగదారుల ఫోరాలున్నాయి. రైతులు చైతన్యవంతులై మొక్కలు కొనేటప్పుడు వాటికి తగిన రశీదులు నర్సరీ వాళ్ళ నుంచి పొందాలి. మొక్కలో కాపుకొచ్చిన తరువాత అవి వాణ్యత లేని కాపు నిస్తే, ఫోరాన్ని ఆశ్రయించవచ్చు.

అధిక దిగుబడి నిస్తాయి అని విత్తనాలను అమ్మి మోసం చేసినందుకు గాను ఒక ప్రముఖ విత్తనోత్పత్తి సంస్థ నుంచి కోట్ల రూపాయల్లో నష్ట పరిహారాన్ని రైతులకు ఫోరం ఇప్పించిన సంఘటనలు ఉన్నాయి.

ఏది ఎలా ఉన్నా, ఫ్యాక్టరీ వాళ్ళు కొంత మంచి మనసు చేసుకొని రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేయడం. విత్తనాన్ని నర్సరీలకు అమ్మకోకుండరం అవసరం. అది వారి కనీస నైతిక బాధ్యత.

— ఒక నిమ్మరైతు

చిత్రసమీక్ష

(9 పేజీ కొరవ)

మూడు పాత్రలకు దర్శకుడు, రచయిత, గాంధేయవాదం ఆకృతిని యివ్వడంలో విఫలమయ్యారు.

రఘువతి కోమా నుంచి కన్ను తెరుస్తాడు. తాము పోరాడి సాధించిన స్వరాజ్యం శాంతి సౌభాగ్యాలలో రామ రాజ్యంలా శోభిల్లుతూ వుంటుందనుకుంటాడు. కాని స్వతంత్ర భారతం పెగలతో పాగలతో రగులుతుండటం చూస్తాడు. ముఖ్యమంత్రి రాఘవ తన కుమారుడు తిలక్ అరాచకాలను చూసి చూడనట్టుంటాడు. అతనిలో గాంధీ తత్వం చచ్చిపోతుంది. రాజారాం "జాతిసేవ" పేర వ్యాయపాధన కోసం ఒక ప్రజా ఉద్యమంలేవదీస్తాడు. స్వార్థపరుల రాజకీయ ఆగడాలు, అల్లరులు, గూండాయిజాలు పాగుతాయి. తిలక్‌ను రాజారాం దళం కిడ్నాప్ చేస్తుంది. చివరన తిలక్ రఘుపతిని చంపాలను కోవటం, చంపలేకపోవటం, ఒక మత్తుమందు బానిస బెల్లుబాండు తోసైన బడి చంపటం జరుగుతుంది.

ఈ మూల కథకు రెండు మూడు ఉపకథలు చేర్చారు. అందులో టాక్సీ డ్రైవర్ (దానరి వారాయణ రావు) కూత ర్పి ముఖ్యమం కొర తిలక్ (ప్రేమించడం పెళ్ళి చేసుకోవటం, చంపటం, టాక్సీ డ్రైవర్ ముఖ్యమంత్రి ఇంట్లో విప్లవం లేవదియ్యటం.అలాగే టివి. జర్నలిస్టు (దివ్యవాణి) ఇన్‌స్పెక్టర్ ప్రతాప్ (జగపతిబాబు) సంపార కథ; అలాగే అసమ్మతి పోతరాజు (ధర్మవరపు సుబ్రహ్మణ్యం) అతని సహచరణి పాత్ర (సైవెజయ) ల ప్రవసనం, వీరు బూతులు వల్లించెందుకు పనిచ్చారు. ఒక్క టాక్సీ డ్రైవర్ పాత్ర తప్ప ఉపకథల్లోని పాత్రలన్నీ విసుగెత్తిస్తాయి. జర్నలిస్టు దివ్యవాణిని శృంగారానికి ఉపయోగించటం, అందునా రఘుపతి సమక్షాన సమంజసంగా లేదు. ఉపకథలు మూలకథను దారి తప్పించాయి. ఈ కథకు సంబంధించిన మంచి భావాలకు దృశ్య రూపం యివ్వడం దర్శకుడు కృతార్థుడు కాలేకపోయాడు. అందువల్ల చిత్రం చరితార్థం కాలేక పోయింది.

స్వార్థబుద్ధులకు తంత్రంగా మారిపోయిన ఈ స్వతంత్రాన్ని పరి రక్షించెందుకు మరో గాంధీ చేత మరో స్వాతంత్ర్య సమరాన్ని సాగించాలన్న ఉద్దేశ్యం కనిపిస్తుంది. ఉద్దేశ్యం బాగుంది కాని, అది సఫలీకృతం కాలేదు. సన్నివేశాలన్నీ అపరిపక్వంగా వున్నాయి. కొత్తదనం కనిపించదు. ఇది వరకు వచ్చిన రాజకీయ చిత్రాల్లాగా ఇది ఒకటైంది. రాజకీయ దృశ్యాల విషయంలో దర్శకుడు అల్లాణి శ్రీధర్ శ్రద్ధ వహించలేదు. చప్పగా వున్నాయి. ఏ పాత్రా సరిగ్గా లేదు. నటీనటులంతా బాగా నటించారు కాబట్టి చిత్రం కొంత నిలుస్తుంది. నిర్మాత, దర్శకుడు వ్రాసిన మాటలు, దేవీప్రియపాటలు, బోట కె. వాయుడు కెమారా గూడా చిత్రాన్ని నిలిపాయి.

సబ్సిడీల రద్దు

(9 పేజీ కొరవ)

వినిపిస్తున్నప్పుడు స్పందించిన మరి కొందరు కరతాళధ్వనులు చేశారు. దీనితో కెసిరెడ్డి బాబుకు, పదిమంది గల మరో గ్రూపుకు మధ్య ఘర్షణ జరిగింది. బాబును మిగతా జట్టు వారు ఆ తర్వాత పదే పదే బెదిరించడమే గాక ఫిబ్రవరి 13 న అతని గదికి వెళ్ళి అతడ్ని ఇనుపరాడ్లతో కొట్టి, కత్తితో పొడిచారు. తీవ్రంగా గాయపడిన బాబును పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చగా, 22 వ తేదిన అతను మృతి చెందారు. సినిమా పిచ్చిమోతాదు మించితే కటకటాలే ఇటువంటి వైపరీత్యాలు మామూలే.!

మోహన్‌బాబుతో నెల్లూరీయుల చిత్రం

శ్రీ పాయిశాంతి ఫిలిమ్స్ పతాకంలో పి. శ్రీధర రెడ్డి నిర్మించే చిత్రానికి తమిళంలో సూపర్ హిట్ అయిన " తాలాట్టుకేక్కుదమ్మా" చిత్రం ఆధారం. మాటలు : పరుచూరి బ్రదర్స్. ధాయ: గోపాలరెడ్డి. ఎ. కోదండరామిరెడ్డి దర్శకత్వంలో మోహన్‌బాబు నటించే తొలి చిత్రం ఇదే కావడం మరో విశేషం.

జమీన్‌రైతు
సంవత్సర చందా రూ 75/-
అర్ధ సంవత్సర చందా రూ. 40

ఇల్లు అమ్మబడును

నెల్లూరు పత్తేఖాన్ పేట, సగిలి వారి వీధి, డోర్ నెం. 23/945గల 19 1/2 అంకణముల స్థలంలో 6 1/2 అంకణముల మిద్దె యిల్లు అమ్మబడును.

వివరములకు
పి.వి. సుబ్బారావు
రిజిస్టరాఫీసుమాస్టర్ 26/469, పొట్టేళ్ళ కాలని, A.K. నగర్, నెల్లూరు 524 004

ఇల్లు అమ్మబడును

నెల్లూరు గాంధీనగర్, పాయిబాబా ఎంట్రెన్స్ వీధిలో డోర్ నెం. 16/1277 గల 52 అంకణముల స్థలంలో క్రింద పైన సుమారు 25 అంకణముల మిద్దె ఇల్లు అమ్మబడును.

వివరములకు
కేశవరావు
ఫోన్ నెం. 24570

In The Court of the Prl. Sale Judge Narasarapet

OS 68/81 - I A. 683/90

Y.G. Krishna Murthy
Petitioner
Vs.
Gopu Anasuyyamma & others
Respondents

NOTICE

Please take notice that the above Petition stands posted for notice of R6 Koppula Seshi Reddy, son of Subba Reddy, R8 Gopu Bhima Reddy, son of Venkata Reddy. R9 Koppula Basi Reddy, son of Subba Reddy on 20-3-92 by 10-00 AM., before the above Court, finalising which the matter will be decided exparty.

E. Kameswara Rao
Advocate for Petitioner

In the Court of the Prl. Munisif Magistrate TENALI

O.S. 2397/88 - EP 91/91

పరుచూరు వెంకటేశ్వర్లు
-- DHR
Vs
యార్లగడ్డ అంజయ్య. (తండ్రి) అంకాలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మార్కాపూర్, ప్రకాశం జిల్లా
-- JDR

D.H.R. తరవు పట్టికన

యీ పై నెంబరు అమలులో మీకు ఆర్డర్ 21 రూలు 22 వేదిను నిమిత్తం 19-3-92 తేది వాయిదా వేసి యున్నారు. గాన మీకు ఆక్షేపణలు ఉన్న యెడల మీరు ఆక్షేపణలు 19-3-92 తేదిన ఉదయం 10-30 గంటలకు పై కోర్టువారి ఎదుట తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించ బడునని యిందు మూలముగా తెలియ జేయడ మైనది.

వాయిదా:- 19-3-92

K.V.R. Mohana Rao
Advocate for DHR

Statement about ownership and other particulars about the News Paper

ZAMINRYOT (TELUGU WEEKLY)

Nellore - 524 001. -- Andhra Pradesh

Form IV (See Rule 8)

1.	Place of Publication	17/170, Tipparajuvari St., Nellore — AP (INDIA)
2.	Periodicity of Publi-cation	Weekly
3.	Printer's Name Nationality & Address	N. Dolendra Prasad Indian, CAM Compound Buildings, Near Stat Bank Nellore — AP
4.	Publisher's Name Nationality & Address	– do –
5.	Editor's Name Nationality & Address	– do –

6. Names and Addresses of the individuals who own the newspaper and partners of Share Holders holding more than one percent of the total capital :

Zamin Ryot Committee :

1.	Sri N. Sreeramamurthy, Military Colony, (Opp: LIC) Nellore – 524 004.	President
2.	Sri T. Vanamali, Near Little Flower School, Nellore – 524 004.	Secretary
3.	Sri N. DolendraPrasad CAM Compound Buildings, Near State Bank, Nellore – 3.	Member
4.	Sri N Kosal Ram No. 8 Sriram Colony, Abhirampuram, Madras – 600 018.	Member
5.	Sri N. Yaminichandra Andhra Bank, Rajahmundry	Member

I N.DOLENDRA PRASAD here by declare that the particulars given above are true to the best of my knowledge and belief.

N. DOLENDRA PRASAD, Publisher

బడ్జెట్ — పరిశీలన

(2 పేజీ తరువాయి)

గత ఏడాది మన్మోహన్ సింగ్ దానిని 150శాతానికి పరిమితం చేశారు. ఈ ఏడాది మరింత తగ్గించి గరిష్టాత్మం 110గా నిర్ణయించారు. దీనివల్ల పరిశ్రమల కవసరమైన యంత్రాలు విదేశాల నుంచి చవకగాదిగుమతి చేసుకోవచ్చు. ఫలితంగా పరిశ్రమలకయ్యే పెట్టుబడి తగ్గుతుంది. ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది. దాని వల్ల విదేశాలకు కాంపిటేటివ్ రేటుతో సరుకులు అమ్మవచ్చు. ప్రపంచ మార్కెట్లో మన పరిశ్రమలు పోటీకి తట్టుకొని నిలబడుతాయి. ఈ తగ్గింపు వల్ల 1700 కోట్ల ఆదాయం కోల్పోవలసి వస్తుంది. ఈ సంవత్సరం పరిశ్రమలకు అవసరమయ్యే యంత్రాల దిగుమతులపై సుంకాన్ని 60 శాతా, ఎలక్ట్రానిక్ రంగానికి మరింత 50శాతనికి తగ్గించారు. దీనివల్ల ప్రభుత్వానికి 840కోట్ల నష్టం వస్తుంది. కాని పరిశ్రమలు బాగుపడుతాయి. కష్టమ్స్ పై అక్సిలరీ పన్ను కూడా తగ్గించారు. దీనివల్ల వచ్చే నష్టం 125 కోట్లు.

తెగుళ్ల మందులు చవక

వ్యవసాయానికి పనికి వచ్చే తెగుళ్ళమందులపై 35శాతం పన్ను తగ్గించారు. వీటి తయారీకి అవసరమయ్యే కొన్ని దిగుమతులపై 55శాతం పన్ను తగ్గించారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే విత్తనాలు, కూరగాయల మొక్కలు, పండ్లు, పూలతోటలకు సంబంధించి విత్తనాలు వగైరాలకు పూర్తిగా పన్ను రద్దు చేశారు. ప్రపంచంలో విమారుమూల ఏ మంచి విత్తనం లేదా మొక్క మంచిదని తెలిసినా నా రైతు నేరుగా దిగుమతి చేసుకోవచ్చు. నారువేతకు పనికివచ్చే యంత్రాలకు దిగుమతి పన్ను 40 శాతానికి తగ్గించారు.

సినిమాలపై ప్రేమ

సినిమా రంగంపై కూడా ఆర్థిక మంత్రి ప్రేమ ప్రదర్శించారు. కలర్ నెగటివ్‌ల దిగుమతి సుంకాన్ని 20శాతం తగ్గించారు. పత్రికలకు బహుమానంగా గ్లేజ్‌డ్ ప్రింట్ పై పన్ను రద్దు చేశారు.

తరువ మరువారం

జిల్లావార్తలు

(5 పేజీ తరువ)

ముఖ్యమంత్రి గూడూరుకు మంత్రి ఉదయగిరికి మాత్రమే పరిమితమై పనులు చేసుకుంటూ పోతే తక్కిన జిల్లా సంగతులెవరు చూస్తారు.?

తుమ్మగుంట శివరాత్రి

తుమ్మగుంట అయ్యప్ప దేవాలయంలోని శ్రీ అన్నపూర్ణా దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో మార్చి 28నుంచి 5తేది వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. ప్రతిరోజూ వేద పారాయణ, నాదస్వర కచేరి, నిర్వహించారు. శ్రీ బి. పట్టాభి రామయ్య ఈ కార్యక్రమాలు పర్యవేక్షించారు.

కులూరుకు ఆర్.టి.సి. బస్సులు

కులూరుగ్రామంలోకి ఆర్.టి.సి. అధికారులు బస్‌లు నడపడానికి నమ్మతించారని శ్రీ దరిమడుగు కామయ్య తెలియజేస్తున్నారు. అప్పటివరకు బస్‌లను మెయిన్ రోడ్డులోనే నిలిపివేస్తుండినారు. ఫలితంగా కాలేజీ విద్యార్థిని విద్యార్థులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు రెండు కిలోమీటర్ల దూరం నడవవలసి వస్తుండేది. కామయ్య గారు రవాణామంత్రిని కలిసి, ఆయనచేత ఉత్తర్వు చేయించి, అమలు చేయించారు. గ్రామస్థులాయనకు కృతజ్ఞతలు తెల్పుతున్నారు.

మాదాను గంగాధరం గారి గ్రామానికి బస్‌లు రావాలన్నా మంత్రి ఉత్తర్వు చేయాలా ? గంగాధరం గారికి గ్రామంపై అంత అశ్రద్ధ ఎందుకు కల్గిందో మరి !

పెండిండ్లు

(8 పేజీ నుండి)

ఆజాను బాహుడు, ఘటనా ఘటన సమర్థుడైన నెల్లూరు సర్వేయరు శ్రీ దుప్పూరు సూర్య ప్రకాశరావు పుత్రిక శ్రీ వర లక్ష్మమ్మ; ప్రకాశ రావు మేనల్లుడు, పెళ్లకూరు శ్రీ వాగణం భాస్కర రావు పుత్రుడు గారి శంకర రావు కళ్యాణం 16 తేది నెల్లూరు టి.వి.ఎస్. కళ్యాణ మండపంలో జరిగింది. స్థలమ్ తక్కువ గాని రాజకీయ అధికార అనధికార పోజరు మాత్రం అధికమే.

* * *

ఇందుకూరు పేట ముఖ్యరైతు శ్రీ సూదలగుంట పుల్లప నాయుడు మనమరాలుశ్రీ రఘురామయ్య కుమార్తె గౌరీ కుమారి; నెల్లూరు- శ్రీ పి. పెద వెంగయ్య నాయుడు కుమారుడు ప్రభాకర్ బి.టెక్. వివాహం 27 తేది ఇందుకూరు పేటలో వధువు ఇంట జరిగింది.

* * *

కావలి న్యాయవాది, కమ్యూనిస్టు విధానాలకు పార్టీలకు విముఖుడుగా మారిన రాజకీయ వాది, చొరవ చురుకుదనం గల మిత్రుడు శ్రీ వి.వి. నరసింహాచార్యులు కుమారుడు వెంకటకృష్ణ బి.ఎస్.సి., బి.టెక్., కావలి విద్యుత్ శాఖ అడిషనల్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ సముద్రాల రంగమన్నార్ కుమార్తె లక్ష్మి అనూరాధ బి.ఎస్.సి. వివాహం 27 తేది కావలి కళ్యాణమండపంలో జరిగింది.

బుల్డోజర్లు బాడుగకు ఇవ్వబడును

మంచి రన్నింగ్ కండిషన్‌లో నున్నవి బాడుగకు ఇవ్వబడును.

జగన్మోహన రావ్
విజయవాడ
ఫోన్స్ : Off 67977 Res: 65525

ఇల్లు అమ్మబడును

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట అయ్యాచలం వీధి డోర్ నెం. 6.3/492-2 గల 10 అంకణముల స్థలంలో క్రింద 15 పైన 15 అంకణముల కట్టుబడి గల ఇల్లు అమ్మబడును. వివరములకు ఆర్ యింట్లో నిత్యం ఇన్స్టిట్యూట్‌లో సంప్రదించండి.

అమ్మకము

నెల్లూరు మండపాల వీధి, సుందర గిరివారి వీధిలో D.NO. 15/42, 34అంకణములు, 15/45 26 అంకణములు నివాసమునకు అపార్టుమెంట్‌కు సరిపోవు ఆళ్ళు అమ్మక మునకు కలవు వివరములకు

ఫోన్ నెం. 26946

విజయ వక్కపొడి
ట్రంకు రోడ్డు – నెల్లూరు
మా వద్ద విజయ "మ్యారేజ్ స్పెషల్ వక్కపొడి 500,200 grams ప్యాకింగ్ లో లభించును.



చింతలపల్లి అన్నపూర్ణమ్మగారు
జననం. 16.9.1916 నిర్యాణం.29.2.92

3.5.106 నారాయణగూడా
హైదరాబాదు - 500 029
ఫోన్ 45789

శ్రద్ధాంజలి

సంసార సాగరంలో జీవిత నౌకను, భగవంతుని పై అచంచల భక్తితో, ఆభక్తి ఇచ్చిన శక్తితో నడిపి సురక్షితంగా గమ్యం చేర్చిన నావికులు మీరు

ప్రేమ వాత్సల్య మూర్తి అయిన మీరు ఆప్యాయత, ఔదార్యం ఉచ్ఛ్వాస నిశ్వాసాలుగా జీవించారు. అనుభవైక వేద్యమైన అనురాగ హృదయంతో, సహనం, దయ, ఆదరణ మంచితనంతో మా జీవితాలను తీర్చిదిద్దిన మీ ప్రేమ పూరిత హృదయమే మాకు మార్గదర్శి.

అసాధారణ వితరణశీలిగా ఎందరి జీవితాలకో నీడ కల్పించిన మీ ఔదార్యం మాకు ఆదర్శం జీవితంలో మీ ఆరాధ్య దైవమయిన శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య కృపతో మీ అమర వాణి మా జీవితాలయంలో జేగంటగా మ్రోగాలని వేడుతూ మీ ఆత్మశాంతికై అనంతం ఆ విశ్వేశ్వరుణ్ణి ప్రార్థిస్తూ,

మీ బిడ్డలు

శ్యామ్ మోహన్	రామ్‌మోహన్	లీలామోహన్
ఇందిరా దేవి	కుసుమ	చంద్రారెడ్డి
నరేంద్ర	దివ్య	మాలిని
ప్రశాంత్	దీప	అనుపమ

ఉత్తరక్రియలు – పెద్దకర్మ 12.3.92
గురువారం హైదరాబాదులో మా స్వగృహమున జరుగును.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET printing at Nayagara Books Pvt. Ltd. Nellore.